వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
బుధవారం 29 జనవరి 2025

## ప్రజాదర్బార్ అర్జీలను నిర్లక్ష్యం చేయరాదు

**రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**



**చిన్నమండెం, జనవరి 28 ప్రభాతవార్త :**

ప్రజాదర్బార్ కార్యక్రమంలో వచ్చే అర్జీలను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మంత్రి మండలంలోని, బోరెడ్డిగారిపల్లెలోని తమ నివాసం నందు ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలకుల నిర్లక్ష్యం వల్ల అన్నమయ్య జిల్లాలో సమస్యలు అధికంగా ఉన్నాయని అన్ని శాఖల అధికారులు తమ పరిధిలో వచ్చే అర్జీలను నిర్లక్ష్యం చేయకుండా పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలన్నారు. అన్నమయ్య జిల్లాలో ఎక్కువగా భూసమస్యలు ఉన్నాయని భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్‌రెడ్డి జిల్లా నలుమూలల నంచి వచ్చిన బాధితుల అర్జీలు స్వీకరించి వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు.

## రామసముద్రం కొండ ప్రాంతంలో నెమలి

**పురివిప్పి నెమలి నాట్యం కనుల విందు**

**రామసముద్రం, జనవరి 28 ప్రభాతవార్త:**



రామసముద్రం మండలానికి కొద్ది దూరంలో కర్నాటక బార్డర్ ఉండడంతో అక్కడ చుట్టూ కొండలు, అటవీప్రాంతం ఉంది. ఈ గుట్టప్రాంతంలో ఓ నెమలి బుధవారం పాదచారులను ఆకట్టుకొంది. అదే గుట్ట ప్రాంతంలో నెమలి సాయంత్ర సమయాన వాతావరణం చల్ల బడడంతో ఆహ్లాదంగా నాట్యం చేసింది. ఈనెమలి పురి విప్పి.. నాట్యం చేసిన దృశ్యాలను యువత కొందరు కెమెరాలో బంధించి వాట్సప్, ఫేస్‌బుక్, ట్విటర్లలో హల్‌చల్ చేశారు. కనువిందు చేసిన నెమలి నాట్యంను తనివితీరా తిలకించామని చెప్పుకొచ్చారు.

# మత్స్యకారుల సంక్షేమానికి అండగా ప్రభుత్వం

- వెలిగల్లు జలాశయంలోకి 4.80 లక్షల చేపపిల్లలు విడుదల... - రాయచోటి నియోజకవర్గంలో శాశ్వత నీటిసమస్య పరిష్కారానికి చర్యలు

- అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇల్లు మంజూరు... - రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి





**గాలివీడు, జనవరి 28(ప్రభాతవార్త):**

మత్స్యకారుల సంక్షేమానికి అండగా రాష్ట్ర ప్రభుత్వం నిలుస్తోందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయన సోదరుడు టీడీపీ నాయకులు మండిపల్లి లక్ష్మీప్రసాద్‌రెడ్డితో కలిసి మత్స్యశాఖ వారి ఆధ్వర్యంలో మండలంలోని వెలిల్లు ప్రాజెక్టులో 4.80 లక్షల చేపపిల్లలను విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మత్స్యకారుల సంక్షేమానికి ఎనలేని కృషి చేస్తున్నారన్నారు. మత్స్యకారుల అభివృద్ధి కోసం వారికి సబ్సిడీపై వలలు, బోట్లు, ఐస్‌బాక్సులు, మోటారుసైకిల్ ఇచ్చి ఆదుకోవడం జరుగుతుందన్నారు. మత్స్యకారులు ప్రభుత్వ ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకొని మరింత అభివృద్ధి చెందాలన్నారు. గాలివీడు మండలంలో దాదాపు 300 కుటుంబాల చేపల వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నారని వారందరికీ తమ వంతు సహాయ సహకారాలు ఉంటాయన్నారు. రాయచోటి నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు రాబోయే మూడు సంవత్సరాలలో వెలిగల్లు ప్రాజెక్టు ద్వారా నీటి సరఫరా చేసి శాశ్వత నీటిసమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం నియోజకవర్గంలో 300 బోర్లు, మోటార్లు బిగించి గ్రామాలకు నీటిసరఫరా చేయడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వంలో దౌర్జన్యాలు, భూఅక్రమాలు అనేకం జరిగాయని, ఈ ప్రభుత్వంలో మాత్రం అలాంటివేవీ జరగవని స్పష్టం చేశారు. నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇంటి స్థలం మంజూరు చేయించి ఇల్లు నిర్మించడం జరుగుతుందన్నారు. గృహ నిర్మాణ శాఖ నూతన పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాలలో నివాసం ఉండే వారికి 3 సెంట్లు, మున్సిపాలిటీ పరిధిలో ఉన్న వారికి 2 సెంట్లు చొప్పున ఇంటి స్థలం ఇచ్చి ఇల్లు కట్టించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వానికి సంక్షేమం అభివృద్ధి రెండు కల్లు లాంటివని రాబోయే రోజులలో సీఎం చంద్రబాబు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో పరుగులు పెట్టించి ప్రతి ఒక్కరి సంక్షేమానికి బాటలు వేయడం జరుగుతుందన్నారు. హంద్రీనీవా కాలువలు అభివృద్ధి చేసి 22 వేల ఎకరాలకు సాగునీరు అందించి రైతులను ఆదుకోవడం జరుగుతుందన్నారు. గాలివీడు మండలంలో పనిచేసే రెవెన్యూ అధికారులందరూ రైతులకు అందుబాటులో ఉండి శాశ్వత భూసమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి 8 నెలలు అవుతుందని ఈ 8 నెలల కాలంలో ప్రజలు ఎటువంటి సమస్యలకు గురికాకుండా సుఖ సంతోషాలతో జీవిస్తున్నారన్నారు. ఇలాంటి మంచి ప్రభుత్వానికి రాబోయే రోజులలో ప్రతి ఒక్కరూ సహాయ సహకారాలు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్య శాఖ డీడీ సుస్మిత, తహసీల్దార్ భాగ్యలత, ఎంపీడీఓ జవహర్‌బాబు, నీటి పారుదల శాఖ అధికారులు పాల్గొన్నారు.

**ఎస్పై వేధింపులుతోనే**

# గంగాధర్ ఆత్మహత్య !

**స్టేషన్ అవరణంలోనే పురుగుల మందు తాగిన గంగాధర్**

**పోలీస్ స్టేషన్ ఎదుట కుటుంబ సభ్యులు ధర్నా**



**పులివెందుల, జనవరి 28, ప్రభాతవార్త :**

పులివెందుల అర్బన్ ఎస్పై నారాయణ స్వామి వేధింపులు తాళలేక మండల పరిధిలోని మోట్నూతల పల్లె గ్రామానికి చెందిన రెడ్డిబోయిన గంగాధర్ (30) పోలీస్ స్టేషన్ ఆవరణలోనే పురుగుల మందు తాగి మంగళవారం ఆత్మహత్య చేసుకుంటున్నాను అని చెప్పి ఆత్మహత్యకు పాల్పడ్డ సంఘటన చోటుచేసుకుంది. పురుగుల మందు తాగిన సమయంలో దగ్గరకి వచ్చిన పోలీస్‌లతో ఆత్మహత్యకు కారణం ఎస్పై వేధింపులేనని వెల్లడించాడు. వెంటనే పోలీసులు చికిత్స కోసం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించగా మెరుగైన చికిత్స కోసం కడప రిమ్స్ కు తరలిస్తుండగా గంగాధర్ మృతి చెందాడు. పోలీస్‌లు తెలిపిన మేరకు రెడ్డిబోయిన గంగాధర్ అదే గ్రామానికి చెందిన గడ్డం గంగాధర్ భార్యతో అక్రమ సంబంధం పెట్టుకున్నాడని ఈ విషయమై పెద్దమనుషుల వద్ద పంచాయితీ కూడా జరిగింది. కానీ రెడ్డి బోయిన గంగాధర్ ఈ మధ్య గడ్డం గంగాధర్ భార్యను నాతో గడపాలి అని వేధింపులకు గురిచేసే వాడని ఇదే క్రమంలో ఈనెల 23 వ తేదీన బైక్‌పై వస్తున్న గడ్డం గంగాధర్ తలపై కట్టెతో బలంగా కొట్టడంతో గాయాలు అయిన పిర్యాదు మేరకు 31/2025 సెక్షన్ 109 బి.ఎన్.ఏస్‌గా కేసు నమోదు చేయడం జరిగింది అని దీంతో రెడ్డిబోయిన గంగాధర్ కోసం గాలింపు చర్యలు చేపట్టామని ఆ రోజు నుంచి తప్పించుకొని తిరుగుతున్న రెడ్డిబోయిన గంగాధర్ హఠాత్తుగా మంగళవారం మధ్యాహ్నం పోలీస్ స్టేషన్ ఆవరణలోకి వచ్చి పురుగుల మందు సేవించాడు అని వెంటనే అక్కడ వున్న సిబ్బంది ఆటోలో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే పరిస్థితి విషమించింది అని కడప తరలించాలి అని వైద్యులు తెలిపారు. అతనిని తరలిస్తుండగా మార్గమద్యంలో మృతి చెందారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు అర్బన్ సిఐ తెలిపారు. రెడ్డిబోయిన గంగాధర మృతి చెందడంతో కుటుంబం శోక సంద్రంలో మునిగిపోయారు. ఇతడికి భార్య సౌజన్య, ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు కలరు. మా కుటుంబానికి దిక్కు ఎవరు అని వారు రోధించిన తీరు పలువురిని కలిచి వేసింది.

**న్యాయం చేయాలంటూ స్టేషను ముందు ధర్నా చేసిన కుటుంబ సభ్యులు :**



మృతుడు రెడ్డి బోయిన గంగాధర్ తండ్రి కృష్ణయ్య తల్లి నరసమ్మ భార్య సౌజన్య మరియు ముగ్గురు కూమర్తెలు కుమారుడుతో కలిసి పోలీస్ స్టేషన్ ఎదుట న్యాయం చేయాలంటూ ధర్నాకు దిగారు . దీనితో సీఐ కుటుంబ సభ్యులను స్టేషన్ నందు పిలిపించుకుని సంఘటన వాస్తవాలపై మాట్లాడి న్యాయం జరిగేలా చేస్తానని తెలిపారు. మరి ఏ మేరకు ఆ కుటుంబ సభ్యులకి న్యాయం జరుగుతుందో వేచి చూడాల్సిందే.

## యువత క్రీడల్లో రాణించాలి: మంత్రి



**లక్కిరెడ్డిపల్లె, జనవరి 28, ప్రభాతవార్త**

యువత క్రీడల్లో రాణించాలని రాష్ట్ర రవాణా యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం లక్కిరెడ్డిపల్లె మండలంలో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి వాలీబాల్ టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని ప్రతి ఒక్కరు క్రీడలలో పాల్గొని తమ శరీర దారుఢ్యాన్ని పెంపొందించుకోవాలన్నారు. మండల మైనారిటీ నాయకులు ఆర్తీఫుల్లా ఆధ్వర్యంలో ఈ నెల 28,29,30 తేదీలు మూడు రోజులపాటు జరిగే ఈ టోర్నమెంట్లో లక్కిరెడ్డిపల్లె, రామాపురం, గాలివీడు, చక్రాయపేట, మండలాలలోని క్రీడాకారులు పాల్గొంటున్నారని ఈ పోటీలలో ఓడిన వారు నిరుత్సాహం చెందకుండా రాబోయే క్రీడలలో గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్లాలన్నారు. బాస్ వాలీబాల్ టోర్నమెంట్‌లో మొదటి బహుమతిగా 25000, రెండవ బహుమతి 15000, మూడవ బహుమతి 7000 విజేతలకు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ టోర్నమెంట్లో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ప్రశాంత వాతావరణంలో టోర్నమెంట్ను విజయవంతంగా పూర్తి చేయాలని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల యువ నాయకులు మదన్ మోహన్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గాజుల ఖదర్ భాష, ఎర్రగుడి చంద్ర శేఖర్‌రెడ్డి, మాజీ జడ్పిటిసి రెడ్డేయ్య యాదవ్, కాంట్రాక్టర్ యాగంటి పాపయ్య, బీజేపీ మండల అధ్యక్షుడు కొండూరు వెంకట్రామ రాజు, రాజంపేట డాక్టర్ సెల్ ప్రధాన కార్యదర్శి షఫీ నాయక్, బాబుల్ రెడ్డి, మాజీ సర్పంచ్ దేవానంద రెడ్డి, సిద్ధాక వెంకట్రామిరెడ్డి, జనార్దన్ రెడ్డి, నస్రుద్దీన్, మసూద్, మల్లి, అన్వర్, బషీర్, కావలి ఆంజనేయులు,జనార్దన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.





గణతంత్ర దినోత్సవం సందర్భంగా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డు అందుకొన్న చెన్నూర్ పంచాయతీ కార్యదర్శి రామసుబ్బారెడ్డి.

# కూటమిలో కుమ్ములాటలు

**రోడ్లు పనులు ప్రారంభించిన టిడిపి నాయకులు**

**అడ్డుకున్న జనసేన వీర మహిళ**



**సుండుపల్లి, జనవరి 28, ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని జనార్దన్ రెడ్డి నగర్ నందు మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి పనుల్లో భాగంగా ప్రభుత్వం చేపడుతున్న సిసి రోడ్ల నిర్మాణంలో టిడిపి నాయకులు రోడ్డు పనులు ప్రారంభిస్తుండగా అదే వీధికి చెందిన జనసేన మహిళ రెడ్డిరాణి పనులను అడ్డుకున్నారు. దీంతో పనులకు ఆటంకం కలిగింది. ఈ సందర్భంగా రెడ్డిరాణి మాట్లాడుతూ తనకు తెలియకుండా తన వీధిలోనే రోడ్డు వేయడం పార్టీకి సేవ చేసిన తనను మరిచిపోయి ఈరోజు కొందరు టిడిపి నాయకులు రోడ్లు వేయడం చాలా దారుణం అన్నారు కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత అందరిని కలుపుకొని పోకుండా కేవలం ఒక వర్గం మాత్రమే పనులు చేసుకుంటూ జోగులు నింపుకుంటున్నారని తెలిపారు జనసేన పార్టీ తరఫున మండలంలో ఏ కార్యక్రమం జరిగిన తాను ముందుండి నిర్వహించానని అలాంటిదే కూటమి ప్రభుత్వంలో ఒక వర్గం తనను మర్చిపోవడం ఏమిటని ప్రశ్నించారు తన వీధిలో పనులు తనకే కేటాయించాలని ఆమె డిమాండ్ చేశారు ఈ పరిణామంతో అక్కడ కాసేపు పనులు చేస్తున్న సదరు కాంట్రాక్టర్‌కు, జనసేన మహిళ రెడ్డిరానికి మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. ఈ పరిణామంతో ఈ పరిణామంతో కూటమిలో కుమ్ములాటలలో అభివృద్ధికి ఆటంకాలు ఎదుర్కొంటున్నామని ప్రజలు వాపోతున్నారు ఇప్పటికైనా కూటమి అగ్రనేతలు నియోజకవర్గంలో జరుగుతున్న పనులను సమీక్షించి అందరికీ తగు న్యాయం చేస్తే బాగుంటుందని తెలిపారు. ఇప్పటికైనా కూటమి నాయకులు కళ్ళు తెరిచి రాజంపేట నియోజకవర్గానికి దిశా దశ చూపాలని అప్పుడే నియోజకవర్గ అన్ని విధాల అభివృద్ధి బాటలో పయనిస్తుందని తెలిపారు అలాగే కూటమి నేతల కుమ్ములాటలలో రోడ్డు పనులు ఆటంకం జరగకుండా చూడాలని తెలిపారు. వెంటనే సంబంధిత నాయకులు, మరియు అధికారులు చొరవ చూపి పనులను ఎవరు అడ్డుకోకుండా వెంటనే నిర్మాణం చేపట్టాలని ప్రజలు కోరారు. అధికార అభివృద్ధి పనులను అడ్డుకోవడంలో నాయకత్వ లక్షణాలు కనపడువని ప్రజలకు మంచి చేసినప్పుడే నాయకులు అవుతారని ఇలాంటి వారిపై తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు వాపోయారు.

**బకాయిదారులందరూ సకాలంలో పన్నులు చెల్లించి**

# మునిసిపాలిటీ సహకరించండి

**బద్వేల్ అర్బన్ ,జనవరి 28 ,ప్రభాతవార్త**

బద్వేలు మున్సిపాలిటీలోని నీటి సరఫరా చేయు సిబ్బంది మరియు పన్నులు వసూలు చేయు సిబ్బందితో మంగళవారం కమిషనర్ నరసింహారెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పన్ను బకాయిదారులందరూ సకాలంలో పన్నులు చెల్లించి మునిసిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని బకాయి దారులకు రెడ్ నోటీసులు జారీ చేయడం జరుగుతున్నదనీ, స్పందించక పోతే ఛార్జ్ షీట్ ఫైల్ చేయడంతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకోవడము జరుగుతుందన్నారు. చాలా మంది పురపాలక సంఘం ద్వారా అందించే త్రాగునీరు మునిసిపాలిటీ అనుమతి లేకుండా ఇంటి నిర్మాణ పనులకు, స్లాబ్, క్యూరింగ్ మరియు ఇతర నిర్మాణ పనులకు వాడుతున్నారు. బ్రహ్మ సాగర్ నుండి మునిసిపాలిటీ అందించే త్రాగునీటి లో తగు మోతాదులో క్లోరిన్ వుండడం వలన సదరు నీటిని స్లాబ్, క్యూరింగ్ ఇతర ఎలాంటి నిర్మాణ పనులకు వాడిన ఇనుము ,సిమెంట్ తదితర వాటితో రియాక్షన్ జరిగి ఇంటి నిర్మాణాలు త్వరగా పాడవుతాయన్నారు. నీరు సరఫరా చేయు సిబ్బంది నిత్యం తిరుగుతూ ప్రజలకు పై విషయాల అవగాహన కల్పించి ఎవరైతే అట్లు కనెక్షన్ తీసుకున్నారో ఆ కుళాయి కనెక్షన్ లు తక్షణమే తొలగించాలన్నారు. తొలగించక పోతే వారిపై చట్టపరమైన కేసులు కూడా నమోదు చేస్తామన్నారు. అక్రమ కుళాయిలు అన్నీ కూడా తక్షణమే రెగ్యులర్ చేయించాలని చేయించుకొని పక్షంలో కుళాయిలు తొలగించాలని సిబ్బందికి తెలిపారు.అన్ని సచివాలయాలలో పన్నుల వసూళ్ల కొరకు కౌంటర్లు ఏర్పాటు చేయడము జరిగింది. అంతే కాకుండా ఆన్లైన్ మరియు ఫోన్ పే ద్వారా కూడా చెల్లించవచ్చు. కావున పన్ను బకాయిదారులందరూ కూడా అన్నీ రకాల సకాలంలో తప్పక చెల్లించి పురపాలక సంఘం అభివృద్ధికి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ తో పాటు మునిసిపల్ రెవిన్యూ ఇన్స్పెక్టర్ ఖాజా హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.



## త్రాగునీటి పథకాన్ని పరిశీలించిన ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఈ

**బ్రహ్మంగారిమఠం, జనవరి 28 ప్రభాతవార్త :**



బ్రహ్మంగారిమఠంలోని బహుళ గ్రామీణ త్రాగునీటి పథకంను పరిశీలించిన జిల్లా ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ ఏడుకొండలు, జిల్లా జడ్పీ సీఈవో ఓబులమ్మ అనంతరం మండల పరిషత్ ఆఫీసును పరిశీలించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో నీటి సమస్య లేకుండా చూడాలని డ్రైనేజీ అలాగే ముఖ్యమంత్రి ఇంటింటికి కుళాయి ముందస్తుగా పరిశీలించామన్నారు. వేసవికాలంలో నీటి సమస్య లేకుండా చూడాలని జాగ్రత్త పడాలి అన్నారు. అంతకుముందే జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి వారిని మంగళవారం దర్శించుకున్నారు వీరికి మఠం యాజమాన్యం ప్రత్యేక స్వాగతం పలికి తీర్థప్రసాదలు అందజేశారు. అనంతరం శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఎనిమిదో తరం మనవడు శ్రీ వెంకటాద్రి స్వాముల వారితో మాట్లాడి శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి కాలజ్ఞానం జీవిత చరిత్రల గురించి అడిగి తెలుసుకున్నారు . అనంతరం వారికి శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి నూతన సంవత్సరం క్యాలెండర్లను అందజేశారు. వీరి వెంట డిఈలు శివ రుద్ర గౌడ్, కిరణ్,ఎంపీడీవో వెంగముని రెడ్డి , ఈఓ పి ఆర్ రంగయ్య, మేనేజర్ ఈశ్వర చారి, ఏఓ మల్లికార్జున,ఏఈ వెంకటేష్, కాంట్రాక్టర్ చిలమల నారాయణ , పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లు తదితరులు ఉన్నారు.

# అర్జీల సమస్యల పరిష్కారం ముమ్మరం

**కలికిరి, జనవరి 28, ప్రభాతవార్త:**



మండలంలోని 14 గ్రామ పంచాయతీల్లో ఇటీవల జరిగిన రెవెన్యూ సదస్సులలో రెవెన్యూ సమస్యలపై వచ్చిన అర్జీల సమస్యల పరిష్కారం ముమ్మరం చేసినట్లు తహసీల్దార్ మహేశ్వరీభాయ్ తెలిపారు. మంగళవారం తహసీల్దార్ మహేశ్వరీభాయ్ తహసీల్దార్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ 14 పంచాయతీలలో జరిగిన రెవెన్యూ సదస్సులలో రెవెన్యూ సమస్యలపై 1200 అర్జీలు రావడం జరిగిందన్నారు. వాటిలో ఇప్పటికే 60% అర్జీలు రైతుల సమక్షంలో సమస్యలను పరిష్కరించినట్లు తహసీల్దార్ తెలిపారు. రెవెన్యూ సదస్సులో వచ్చిన అర్జీలన్నింటిని ఆన్‌లైన్ చేయడం జరిగిందని ఆ సమస్యలను కూడా రైతులకు నోటీసులు ఇచ్చి వారి సమక్షంలోనే పరిష్కరిస్తున్నట్లు తహసీల్దార్ పేర్కొన్నారు. ఇంకా మిగిలిన 40 శాతం సమస్యలు కొలతలు, సర్వేలకు చెందినవని వాటిని కూడా తమ సిబ్బందితో గ్రామాల్లో పర్యటించి రైతుల సమక్షంలోనే పరిష్కరించనున్నట్లు పేర్కొన్నారు. రైతులకు, ప్రజలకు రెవెన్యూ సమస్యలుంటే నేరుగా తమ దృష్టికి తెస్తే పరిష్కరిస్తామన్నారు. ఇప్పటికే కలికిరి మండలంలో పలు రెవెన్యూ సమస్యలు పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి సహకారంతో పలు సమస్యలు పరిష్కరించడం జరిగిందని తహసీల్దార్ తెలిపారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు రెవెన్యూ సమస్యలపై ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ప్రత్యేక శ్రద్ధ వహించి సమస్యలు పరిష్కరిస్తానని తహసీల్దార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు, తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

**నేడే తెల్లగుట్ట హరిజనవాడలో ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ సమావేశం**

మండలంలోని పత్తేగడ పంచాయతీ తెల్లగుట్ట హరిజనవాడలో బుధవారం స్థానిక సర్పంచ్ అధ్యక్షతన ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ సమావేశం జరుగుతుందని తహసీల్దార్ మహేశ్వరీభాయ్ తెలిపారు. ఈ సమావేశానికి ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, అన్ని శాఖల అధికారులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తహసీల్దార్ తెలిపారు.

# నాటు కోడి -రాగి సంగటి- ఉలవచారు తినాలంటే శంకర మెస్‌కు వెళ్లాల్సిందే





**పీలేరు, జనవరి 28ప్రభాతవార్త:**

పీలేరు పట్టణంలోనే కాకుండా చుట్టుపక్కల ఉన్న సుమారు ఐదు మండలాల్లో ఉన్న 40 పల్లెల నుంచి ప్రతి రోజు మండల పరిధిలో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలు, రెవెన్యూ, పోలీసు మండలాభికార్యాలయం, కోశాదికారి, సబ్‌రిజిస్ట్రాఫీసుతో పాటు సబ్‌జైలు, వెలుగు, మండల విద్యాశాఖకార్యాలయంతో పాటు పలు అభివద్ది కార్యక్రమాలు జరుగుతున్న పీలేరు నియోజకవర్గ ప్రధాన కేంద్రం, పీలేరుకు ప్రతిరోజు సుమారు వందల సంఖ్యలో వివిధ రకాల సమస్యల పరిష్కారం కోసం తో పాటు ప్రభుత్వ, ప్రయివేటు వైద్యశాలలో వివిద రకాల వైద్యం నయం చేసుకోవడానికి రావడం పరిపాటే, అయితే పట్టణ కేంద్రాలలో సరైన బోజన వసతి లేకపోవడంతో మానవతా దక్పదంతో పదిమందికి రుచి, శుచి కలిగిన భోజనం అందించాలని శంకర దంపతులు భావించి గత 20 సంవత్సరాల క్రితం శంకర మెస్ పేరుతో పలు హోటల్స్ ను ప్రారంభించడం తక్కువ ధరతోనే నాణ్యమైన వంటకాలు, వంట సరుకులతో శుభ్రమైన పనిమనుషులతో రాగి సంగటి, ఉలవచారు, నాణ్యమైన పెరుగు, నాటు కోడి, తదితర నోరూరించే వంటకాలను సకాలంలో తయారు చేస్తుండటంతో చుట్టుపక్కల పనుల కోసం వస్తున్న ప్రజలతో పాటు ప్రభుత్వ కార్యాలయాలలో పనిచేస్తున్న అదికారులు, అనధికారులు రుచి, శుచి కోసం శంకర మెస్‌కు వెళ్లాల్సిందేనని పలువురు చర్చించుకోవడం హర్షించదగ్గ విషయం.

**-ఆరోగ్యకమైన భోజనం అందించడమే మాలక్ష్యం...!**

ప్రజలకు సకాలంలో నాణ్యమైన ఆరోగ్యకరమైన భోజనం అందించడం మాలక్ష్యంగా భావించి గత 20 సంవత్సరాల క్రితం కుటుంబ పోషణతో పాటు తమ అభివద్ధి కోసం చిన్న హోటల్ ప్రారంభించామని ప్రారంభమైనప్పటి నుంచి చుట్టుపక్కల ప్రజల అభిమానం, అండదండలతో అధికారుల చొరవతో నాణ్యమైన భోజనం అందించడం ధ్యేయంగా భావించి చిన్న హోటల్ ప్రారంభించడమే కాకుండా భార్యా భర్తలు ఇరువరు పని మనుషుల వలె వంట పనులు చేసుకుంటూ వచ్చిన ఆదాయంతో కుటుంబ పోషణకు కూడా ఇబ్బంది లేకుండా జరుగుతుండటం సంతోషం అని ఆయన ప్రభాతవార్తతో అన్నారు. అలాగే హోటల్‌లో సంపాదించిన సంపాదనతోనే పిల్లల ఉన్నత చదువులు కూడా సాగించడానికి తోడ్పాటు గా ఉండటం కషికి తగ్గ ఫలితమేనని ప్రాణం ఉన్నంత వరకు రుచి శుచికరమైన భోజనం అందించడమే లక్ష్యంగా భావించి మెస్ నడుపుతున్నట్లు వారు తెలిపారు.

## నూతన విగ్రహ ప్రతిష్ట

**సిద్దవటం, జనవరి 28, ప్రభాతవార్త:**

సిద్దవటం మండలంలోని కడపాయ గ్రామంలో నూతనంగా కోదండ రామాలయ నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు రవికుమార్ శర్మ మంగళవారం మాట్లాడుతూ దేవాదాయశాఖ సర్వశ్రేయోనిది విరాళం రూ.20లక్షలు, లింగంపల్లి కడపాయపల్లి కొంత మంది దాతలు ఇచ్చిన సహకారంతో పనులు జరుగుతున్నాయని ఫిబ్రవరి 13, 14, 15 తేదీల్లో నూతన సీతారాముల విగ్రహ ప్రతిష్ట గ్రామోత్సవాలు జరపడానికి గ్రామస్థులు నిర్ణయించాలని కొంత మంది ఆలయ అభివృద్ధికి ఆటంకం కలిగిస్తున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ప్రతినిధి శివారెడ్డి, మాజీ సర్పంచ్ శివ రామిరెడ్డి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## వరి కుంట్ల ఓబులేష్‌కు నివాళు

**పోరుమామిళ్ల రూరల్, జనవరి 28 ప్రభాతవార్త :**

కాశినాయన మండలం వరికుంట్ల పంచాయతీ వరికుంట్లహరిజనవాడలో మాజీ ఎంపీటీసీ భర్త వరి కుంట్ల ఓబులేష్ అకాల మరణం చెందిన విషయం తెలుసుకొని మంగళవారం బద్వేల్ నియోజకవర్గ సమన్వయకర్త రితేష్ రెడ్డి నివాళులు అర్పించారు.



## సియం చంద్రబాబును కలిసిన నాయకులు

**ఒంటిమిట్ట జనవరి28 ప్రబాతవార్త:**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడును మండల టిడిపి నాయకులు మంగళవారం సియం క్యాంపు కార్యలయంలో కలిశారు. మండలంలో నెల కొన్న సమస్యలను సియం దృష్టికి తీసుకోచ్చారు. వండలంలోటిడిపి నాయకులు కార్యకర్తల మనోభావాలు దెబ్బతినేలా వున్నాయని తెలిపారు. ఇందుకు చంద్రబాబునాయుడు స్పందిస్తూ త్వరలో మీకు న్యాయం జరిగేలా సరైన దిశా నిర్దేశం చేసే నాయకుని ప్రకటిస్తామని సానుకూలాంగా నాయకులకు కార్యకర్తలకు దైర్యం చెప్పరన్నారు. చంద్రబాబును కలిసినవారిలో మండల ప్రదాన కార్యదర్శి బొబ్బిలిరాయుడు. సర్పంచ్ ప్రతినిదిబొడ్డెవెంకటరమణ వున్నరు. ఆనంతరం రాష్ట్ర మంత్రి నారా లోకేష్‌ను కలిశారు. మండల సమస్యలపై వివరించారు. మండలంలో దాదాపు 1200ఎకరాలలో భూఆక్రమాణగత వైకాపా నాయకులు చేశారనిసవ్వే నెంబర్‌లతో సహా ఆయనకు ఇచ్చారు. తరువాతవీరు ప్రజాదర్బార్‌లో కూడా మండల సమస్యలపై వినతి పత్రం ఆందజేశారు. మంత్రి సవితమ్మ, ఎమ్మెల్సీ రాంగోపాల్‌రెడ్డి, ఎమ్మెల్యే తంగిరాలసౌమ్యలను కలసి మండల సమస్యలపై వివరించారు. త్వరలో జరిగే డిడిఆర్సీ మీటింగ్‌లో సమస్యపైలేవనెత్తి తగు పరిష్కరాన్ని వేగవంతం చేస్తామని మంత్రి తెలినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఎస్వీరమణ, మండల ఉపాద్మాక్షుడు మౌలాలి, రోశయ్య, మీనిగ వెంకటరమణ, తదితరులు పాల్గోన్నరు.



## తంబళ్లపల్లె సమస్యలపై స్పందించండి



**తంబళ్లపల్లె జనవరి 28 ప్రభాతవార్త :**

మండలంలోని సమస్యలపై స్పందించాలని మండల బిజెపి అధ్యక్షుడు రమణ మండల అధికారులను కోరారు. మంగళవారం ఆయన బిజెపి నాయకులతో కలసి మండల ఏవో థామస్ రాజా ను ఘనంగా సత్కరించి మండల సచివాలయాల పరిధిలోని మారుమూల గ్రామాలలో మౌలిక సదుపాయాలు, సామాజిక సమస్యలపై దృష్టి సారించాలని వినతి పత్రం ఇచ్చారు. మండల బిజెపి మాజీ అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి, ఆయన వెంట బిజెపి సీనియర్ నాయకుడు మగ్గాలు లక్ష్మయ్య, బిజెపి అసెంబ్లీ కో కన్వీనర్ రామి గాని పల్లి శంకర్ రెడ్డి, కన్నెమడుగు చెరువు సంఘం అధ్యక్షుడు మదనమోహన్ రెడ్డి, తంబళ్లపల్లె హై స్కూల్ కమిటీ చైర్మన్ సుగవాసి శివకుమార్, సీనియర్ అసిస్టెంట్ బాలకృష్ణ నాయక్, తదితరులు ఉన్నారు.

## రవితేజ మృతికి ప్రగాఢ సానుభూతి



**బద్వేలు అర్బన్, జనవరి22, ప్రభాతవార్త**

బద్వేలు మున్సిపాలిటీ పట్టణ అధ్యక్షులు గుర్రంపాటి వెంగల్ రెడ్డి అన్న మాధవరెడ్డి కుమారుడు రవితేజా రెడ్డి మంగళవారం అకస్మాత్తుగా మృతి చెందారు. ఈ సమాచారం తెలుసుకొన్న బద్వేలు టిడిపి యువ నేత రితేష్ రెడ్డి రవితేజా రెడ్డి భౌతికకాయానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పమర్శించి వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## కృషి విజ్ఞాన కేంద్రంనందు కొబ్బరి సాగు, కొబ్బరి చెట్లు ఎక్కేలా శిక్షణ తరగతులు

**కలికిరి, జనవరి 28, ప్రభాతవార్త:**



కృషి విజ్ఞాన కేంద్రం కలికిరిలో కొబ్బరి సాగు మరియు కొబ్బరి చెట్లు ఎక్కే సైకిల్‌పై 7 రోజుల శిక్షణ కార్యక్రమం జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కేవీకే ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా.కె.మంజుల మాట్లాడుతూ శిక్షణ కార్యక్రమంలో భాగంగా 6 రోజుల పాటు కొబ్బరి సాగు రకాలు ఎరువుల యాజమాన్యం పురుగులు తెగుళ్ల యాజమాన్యం కొబ్బరి పోషక విలువలు మరియు కొబ్బరి సాగులో ఖర్చు మార్కెట్ డిమాండ్ గురించి రోజు వారీగా తరగతులు నిర్వహిస్తామన్నారు. అదే విధంగా కొబ్బరి సైకిల్ ఎక్కడంలో శిక్షణ ఇవ్వడానికి కోకోనట్ డెవలప్‌మెంట్ బోర్డు తరుపున వచ్చిన మాస్టర్ ట్రైనర్లు రఘు, శ్రీను సైకిల్ వాడకం గురించి అందులో ఏమైనా సమస్యలు ఏర్పడితే ఇన్సూరెన్స్ గురించి, సీడీబీ తరుపున మొదటి సంవత్సరం శిక్షణ తీసుకున్న రైతులకు ఉచితంగా ప్రీమియం ఉంటుందని తెలిపారు. శిక్షణ కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్తలు డా.శ్రీనివాసులు, డా.వై.పేరు సాహెబ్, డా.ఎస్.సోమశేఖర్‌బాబు, డా.నవీన, డా.కె.మాధురి, 20 మంది రైతులు పాల్గొన్నారు.

## ఇద్దరు ముద్దాయిలకు జైలు శిక్ష, జరిమానా

**సిద్దవటం, జనవరి 28, ప్రభాతవార్త:**



సిద్దవటం పీఎస్ పరిధిలో 2013లో జరిగిన హత్యా యత్నం కేసులో ఇద్దరు ముద్దాయిలకు 5 సంవత్సరాలు జైలు శిక్ష, ఒక్కొక్కరికి రూ.వెయ్యి జరిమానా విధిస్తూ బద్వేలు అడిషనల్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జీ వై.జె.పద్మశ్రీ తీర్పు ఇచ్చారు. నేర నిరూపణ చేసి శిక్ష పడేలా కృషి చేసిన కె.రవికుమార్‌ను, పోలీసు అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ ఈజీ అశోక్‌కుమార్ అభినందించారు. పొలం విషయం తగాదాలో నిందితులు సుబ్బయ్య, సురేష్ కర్ణలు ఎల్లారెడ్డిని కత్తితో పడవడంతో ఆయన గట్టి అరిచారు. దీంతో నిందితులు పారిపోవడం జరిగింది. ఈ విషయమై అప్పటి హెడ్ కానిస్టేబుల్ దస్తగిరి కేసు నమోదు చేయగా ఎస్సై గురునాథ్ విచారణ చేసి కేసు బద్వేలు అడిషన్ అసిస్టెంట్ సెషన్స్ కోర్టులో మంగళవారం రుజువు కావడంతో నిందితులు జైలు శిక్ష, జరిమానా విధించడం జరిగింది.

## ఎన్టీఆర్ సర్కిల్‌లో సుందరీకరణ చేపట్టండి



**కడప కార్పొరేషన్ జనవరి 28 ప్రభాతవార్త:**

కడప నగరంలోని ఎన్టీఆర్ సర్కిల్ లో సుందరీకరణను వైకాపా పాలకవర్గం చేపట్టలేదని టిడిపి నాయకులు కొండా సుబ్బయ్య విమర్శించారు. ఈ మేరకు మంగళవారం కడప కార్పొరేషన్ కమిషనర్ మనోజ్ రెడ్డిని కలిసి ఎన్టీఆర్ సర్కిల్లో సుందరీకరణ చేపట్టాలని వినతి పత్రాన్ని అందించారు. అనంతరం మీడియాతో కొండా సుబ్బయ్య మాట్లాడుతూ ఏళ్ల తరబడి కార్పొరేషన్ పాలకవర్గం వైకాపా చేతుల్లో ఉన్నప్పటికీ ఎన్టీఆర్ సర్కిల్ లో సుందరీ కరణ చేపట్టలేదని మండిపడ్డారు. విశ్వవిఖ్యాత నటుడు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు పేదలకు ఎంతో మేలు చేశారని గుర్తు చేశారు. కనుక ఎన్టీఆర్ సర్కిల్లో సుందరీకరణ చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు చార్లెస్, జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు నాదెళ్ల దస్తగిరి, ఎక్స్ మిలటరీ మ్యాన్, ఎన్టీఆర్ అభిమాని ఆవుల దుర్గాప్రసాద్ యాదవ్ పాల్గొన్నారు.

## నాటుసారా విక్రయిస్తూ ఇద్దరు అరెస్టు

**నిమ్మనపల్లె, జనవరి 28 ప్రభాతవార్త :**

నిమ్మనపల్లె మండలం పంచాయితీ కేంద్రమైన తవళంలోని చెట్లపొదల్లో నాటుసారా నిల్వ ఉంచి విక్రయిస్తున్న అదే గ్రామానికి చెందిన తలారీ ఎల్లారెడ్డి, నాగులయ్యగారిపల్లె గ్రామానికి చెందిన నాగరాజు అనే వారిని మంగళవారం అదుపులోకి తీసుకొన్నట్లు ఎస్ఐ తిప్పేస్వామి తెలిపారు. వీరితో పాటు 15లీటర్ల నాటుసారాను స్వాధీనంచేసుకొన్నట్లు పేర్కొన్నారు.

## మిట్స్ విద్యార్థుల ప్రతిభ

**కురబలకోట, జనవరి 28 ప్రభాతవార్త :**



మిట్స్ ఇంజనీరింగ్ విద్యార్థులకు కుప్పంలోని ఆగస్త్య క్రియోటివిటి క్యాంపస్‌లో జరిగిన స్థిరమైన జీవనం కోసం ఆవిష్కరణ పరిష్కారాలు అనే థీమ్‌పై కేంద్రీకృతమైన వినూత్న కార్యక్రమం అన్వేషణ 2024-25 విద్యార్థులు ప్రతిభ కనపరిచారని ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు. కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ డేటా సైన్స్‌కు చెందిన అసిస్టెంట్ ప్రొపెసర్ భాస్కర్, విధ్యశ్రీల సహకారంతో విద్యార్థులు బాలాజి, చందులు చేసిన ప్రాజెక్టులకు నగదు బహుమతులు పొందారని ఆయన తెలిపారు. బిటెక్ మూడవ సంవత్సరం చదవుతున్న కంప్యూటర్ సైన్స్ డేటా ఇంజనీరింగ్ వారు పొందారని ఆయన తెలిపారు. నౌషాద్, మనోజ్‌కుమార్, యువజ్యోతి, శ్రావ్య, సాయి జశ్వంత్, సాయి బాలాజితకు కన్సలేషన్ బహుమతులు లభించినట్లు ఆయన తెలిపారు. అసిస్టెంట్ ప్రొపెసర్లకుభాస్కర్, విద్యాశ్రీలకు ప్రసంశాఅవార్డులను అందజేసినట్లు తెలిపారు. వారిని కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ ఎన్.విజయభాస్కర్‌చౌదరి, ఈడి కీర్తినాదేళ్ళ, ప్రిన్సిపాల్, అధ్యాపకులు అభినందించారు.

## చిన్న సింగనపల్లిలో పశు ఆరోగ్య శిబిరం

**దువ్వూరు, జనవరి 28, ప్రభాతవార్త:**



మండలంలోని చిన్న సింగపల్లిలో డాక్టర్ రవీంద్ర రెడ్డి ఆధ్వర్యంలో పశు ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో పశు వైద్య చికిత్సలు, గర్భకోశ చికిత్సలు, వ్యాధి నిరోధక టీకాలు, నట్టల నివారణ మందు పంపిణీ చేశారు. శాస్త్రీయ యాజమాన్యంపై అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ శిబిరంలో 7పశువులకు గర్భకోశ వ్యాధులు చికిత్స, 34లేగ దూడలకు మరియు 626 గొర్రెలు మరియు మేకలకు నట్టల మందు తాపించడం జరిగింది. అలాగే సాధారణ చికిత్స 28వేయడం జరిగింది. పశు వైద్య శాఖ చేపడుతున్న కార్యక్రమాల గురించి పాడి రైతు సోదరులకు అవగాహణ కల్పించడం జరిగింది. ఈ శిబిరంలో పశు వైద్య సిబ్బంది బ్రహ్మయ్య, లక్ష్మీకాంత్, ఆరీఫ్, మహిత, సుప్రజ, రాజన్న, క్రిస్టఫర్ మరియు పాడి రైతులు పాల్గొన్నారు.

## ప్రొగ్రేసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ ఎన్నికలు

**పెండ్లిమర్రి, జనవరి 28, ప్రభాతవార్త:**



పీఆర్‌టీయూ ఏపీ సంఘ నిబంధనల ప్రకారం ఉపాధ్యాయులను ప్రొగ్రెసిస్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ సంబంధించి నియమించడం జరిగింది. ఇందులో అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నామినేట్ చేసిన మండల పట్టణ కార్యవర్గం అధ్యక్షులుగా ఎస్.అయ్యవారు, ప్రధాన కార్యదర్శి బి.బాబు, అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నామినేట్ చేసిన మండల పట్టణ కార్యవర్గం అసోసియేట్ అధ్యక్షులు ఎ.అనిల్ కుమార్, ఉపాధ్యక్షులుగా సి.అబ్దుల్, మహిళా ఉపాధ్యక్షులు సోమేశ్వరమ్మ, కార్యదర్శులు ఎన్.అనిల్‌కుమార్, ఎస్.శ్రీలత, మండల/పట్టణ శాఖ కౌన్సిల్‌చే ఎన్నుకోబడిన జిల్లా కౌన్సిలర్ సభ్యులు ఎన్నుకోవడం జరిగింది. సంఘ నియమావళి ప్రకారం ఎన్నికైన నాయకులకు తప్పనిసరిగా పంచాయతీరాజ్ ఉపాధ్యాయ మాస పత్రిక జీవిత చందదారులుగా ఉండాలని లేనిపక్షంలో ఎన్నిక చెల్లదని ఎన్నికల పరిశీలకులు రామమూర్తి, ఎన్నికల అధికారి శివారెడ్డి తెలిపారు.

## ఘనంగా త్యాగరాజు స్వామి ఊరేగింపు



**జమ్మలమడుగు, జనవరి 28, ప్రభాతవార్త:**

జమ్మలమడుగులో నాయి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా త్యాగరాజు స్వామి చిత్ర పటాన్ని ఊరేగింపు ఉత్సవం మంగళవారం నిర్వహించారు. ముందుగా ఈ ఊరేగింపును శ్రీ నారాపుర వెంకటేశ్వర స్వామి దేవస్థానం నుంచి ప్రారంభమై తేరు రోడ్డు, పెద్దపసుపుల మోటు, పాత బస్టాండు, పెద్ద బజారు, అమ్మవారిశాల, పలగాడి మోటు మీదుగా నారాపురం వెంకటేశ్వర స్వామి దేవాలయం వద్దకు చేరుకుంది. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి బి.రాజగోపాల్, జిల్లా అధ్యక్షుడు గుర్రప్ప మాట్లాడుతూ నాయీ బ్రాహ్మణుల ఆరాధ్య దేవుడు త్యాగరాజ స్వామి అన్నారు. ఆయన సేవలే ఈ రోజు నాయీ బ్రాహ్మణులు కొనసాగిస్తున్నారన్నారు. అనంతరం నాయీ బ్రాహ్మణ జమ్మలమడుగు పట్టణ అధ్యక్షులు సుబ్బయ్య త్యాగరాజ స్వామి గురించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో నాయీ బ్రాహ్మణుల సంఘం మాజీ అధ్యక్షులు, కార్యదర్శులు, సభ్యులు, నాయీ బ్రాహ్మణులు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సవాన్ని జయప్రదం చేశారు.

## తెట్టులో వికలాంగుల పెన్షన్లు పరిశీలన

**కురబలకోట, జనవరి 28 ప్రభాతవార్త :**



ఎన్‌టిఆర్ భరోసా అంగవైకల్య ఫించన్లను రెండవ రోజు మంగళవారం తెట్టు గ్రామంలో క్షేత్రస్థాయి డాక్టర్ల బృందం పరిశీలించారు. అంగవైకల్యం ఫించన్లు పొందుతున్న వారి ఇండ్లవద్దకు వెళ్ళి గతంలో వైద్యులు జారీ చేసిన సదరన్ సర్టిఫికెట్లను పరిశీలించి వికలాంగుల స్థితిగతులను చూసి నివేధికలను రూపొందించారు. ఈ కార్యక్రమంలో కురబలకోట పిహెచ్‌సి వైద్యాధికారి శ్రీధర్, ఆ గ్రామ సెక్రటరీరామప్పనాయుడు, వేల్ఫేర్ అసిస్టెంట్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అంగవికలాంగుల పెన్షన్ తనిఖీ

**రామసముద్రం జనవరి 28 ప్రభాతవార్త**



రామసముద్రం మండలంలో అంగవికలాంగుల పెన్షన్ తనిఖీ మంగళవారం అధికారులు చేపట్టారు. అన్నమయ్య జిల్లా వచ్చిన డాక్టర్లు, అధికారులు బృందం మంచానికే పరితమై 15,000 వేలు పెన్షన్ తీసుకుంటున్న లబ్ధిదారుల ఒరిజినల్ పెన్షన్ కార్డు, వికలాంగుల ధ్రువీకరణ పత్రాలను పరిశీలించారు. మండలంలో పెన్షన్ లు తనిఖీ అలాగే చెంబకూరు మేజర్ పంచాయతీ లో నలుగురు పెన్షన్‌లు పొందుతున్నట్లు అధికారులు తెలిపారు. పరిశీలనలో పాల్గొన్నా అన్నమయ్య జిల్లా వైద్య బృందం అధికారులు ఎంపిడిఓ భానుప్రసాద్ సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల పట్ల జాగ్రత్త వహించాలి

**బద్వేల్ అర్బన్ ,జనవరి 28 ,ప్రభాతవార్త**



రోడ్డు ప్రమాదాల పట్ల ప్రతి ఒక్కరు జాగ్రత్త వహించాలని రూరల్ సీఐ నాగభూషణం పేర్కొన్నారు. మంగళవారం ఆయన తన సిబ్బందితో కలిసి బద్వేల్, అట్లూరు మండల పరిధిలోని పలు ప్రధాన రహదారులలో వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వారికి ఆయన వారిని ఉద్దేశించి మాట్లాడుతూ మితిమీరిన వేగం రోడ్డు ప్రమాదాలకు కారణమన్నారు. వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ తమ కుటుంబాన్ని దృష్టిలో ఉంచుకొని నడపాలని తద్వారా ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ఇంటికి చేరుకోవచ్చు అన్నారు. కుటుంబ పెద్దకు ఏదైనా ప్రమాదం జరిగితే ఆ కుటుంబానికి దిక్కుతోచని స్థితికి ఏర్పడుతుందని, కావున మద్యం తాగి కానీ, సెల్ ఫోన్ మాట్లాడుతూ కానీ వాహనాలు నడపడం సరైన పద్ధతి కాదన్నారు అలాగే కార్లలో ప్రయాణించే ప్రతి ఒక్కరు సీటు బెల్టు తప్పనిసరిగా పెట్టుకోవాలన్నారు. ముఖ్యంగా రోడ్డు భద్రతా నియమాలు తప్పనిసరిగా పాటించాలని వాహనాలు నడిపే వారికి సంబంధిత వయసు తప్పక ఉండాలని అలా లేకపోతే వారి తల్లిదండ్రులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదాలు అధికమయ్యాయని ఇందుకోసమే తాము ప్రత్యేకించి తనిఖీలు చేపట్టాల్సి వస్తుందన్నారు. అలాగే త్రిబుల్ రైడింగ్ చేయడం కానీ రాంగ్ రూట్లో వాహనాలు నడపడం కానీ వంటివి చేయరాదన్నారు అలాగే ఆటో వారు కెపాసిటీకి మించి ప్రయాణికులను ఎక్కించుకోవడం చట్టరీత్య నేరమన్నారు, ద్విచక్ర వాహనదారులు ప్రతి ఒక్కరూ బయటికి వెళ్లే సమయంలో హెల్మెట్ ధరించి ప్రయాణం చేయడం సురక్షితమన్నారు, వాహనాలకు సంబంధించిన పత్రాలను ఎప్పటికప్పుడు సరి చేసుకుంటూ ఉండాలని పలువురు వాహనదారులకు పలు రకాల సలహాలు సూచనలు ఇచ్చారు.

## ప్లీనరీ సమావేశాలు విజయవంతం చేయండి

**వేంపల్లి, జనవరి 28, ప్రభాతవార్త :**



జనసేన పార్టీ రాజంపేట పార్లమెంట్ సమన్వయకర్త వెల్లటూరు శ్రీనివాసరాజును మంగళవారం పులివెందుల నియోజకవర్గ జనసేన పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ దాసరి రవిశంకర్ కడప విమానాశ్రయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ సమస్యలపై ఆయనతో చర్చించారు. , మార్చి 12,13,14, తేదీల్లో మూడు రోజుల పాటు పిఠాపురంలో జరుగు ప్లీనరీ సమావేశాల గురించి కూడా చర్చించారు. అధిస్టానం ఆదేశాల మేరకు అందరూ పని చేయాలని సూచించారు. ప్లీనరీకి సంబందించి కార్యకర్తలు, అభిమానులను భారీగా సమీకరించి విజయవంతం అయ్యేందుకు కృషి చేయాలని శ్రీనివాసరాజు సూచించారు. కార్యక్రమంలో పులివెందుల, వేంపల్లె జనసేన నాయకులు నాగ మల్లికార్జున, మైదుకూరు జనసేన నాయకుడు లక్ష్మీభరత్, గోపికృష్ణ పాల్గొన్నారు.

## పశువ్యాధుల పట్ల జాగ్రత్తలు తీసుకోండి

**సిద్దవటం, జనవరి 28, ప్రభాతవార్త:**



మోదీన్‌సాబ్ పల్లె శాఖరాజుపల్లె గ్రామాల్లో పశు ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేసి పాడి రైతులకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సలహాలు, సూచనలు అందించారు. మండలంలో మంగళవారం జరిగిన పశు ఆరోగ్య శిబిరాలు కార్యక్రమంలో పశు వైద్యాధికారి శివశంకర్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశు వ్యాధుల పట్ల పాడి రైతులు అప్రమత్తత తప్పనిసరి అని దూడలు, గొర్రెలు, మేకల్లో నట్టల నివారణ చాలా ప్రధానమని తెలిపారు. పశువుల గర్భకోశ వ్యాధులను పాడి రైతులు ఎప్పటికప్పుడు గుర్తించి స్థానిక వెటర్నరీ వైద్యులతో సలహాలు, సూచనలు తప్పనిసరిగా తీసుకోవాలని ఈ ఆరోగ్య శిబిరాలు జనవరి 30వ తేదీ వరకు గ్రామాల్లో జరుగుతాయని పాడి రైతులు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ వైద్యాధికారి డా.శివశంకర్, జేఈఈవో సుబ్బలక్ష్మమ్మ, ఎల్ఎస్ఏ సాల్మన్‌రాజు, ఏహెచ్ఏ భరద్వాజ్‌రెడ్డి, గంగోత్రి యాదవ్, పశువైద్య సిబ్బంది, పాడి రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం మాట మార్చడం దారుణం

### జీఓ నెం 77ను తక్షణం రద్దు చేయాలి

**పీలేరు జనవరి 28 ప్రభాతవార్త :**



రాష్ట్ర వ్యాప్తంగా సంక్షేమ పథకాల పైన,కూటమి ప్రభుత్వం మాట మార్చడం సిగ్గు చేటు అని కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దెల.అమృత్ తేజ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాల అమలుపై యూటర్న్ తీసుకున్న కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నేడు రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు పత్రిక సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.అందులో భాగంగా పీలేరులో పత్రిక విలేకరులతో అమృత్ తేజ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రతి విద్యార్థికి 15000 ఇస్తాము అని చెప్పిన ముఖ్యమంత్రి.నారా చంద్రబాబు నాయుడు గారు, ఇప్పుడు పూర్తిగా హామీలు అమలు చేయడం సాధ్యం కాదు అని చెప్పడం దారుణము అని అన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి బాగాలేదు అని బీహార్ కంటే ఆంధ్రప్రదేశ్ ఆర్థిక పరిస్థితి దిగజారిపోయింది అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు అనడం విడ్డూరంగా ఉంది అని అన్నారు. హామీలు అమలు చేయలేనప్పుడు ప్రజలను నమ్మించి ఎందుకు మోసం చేశారు అని నిలదీశారు. యువగళం పాదయాత్రలో పీజీ విద్యార్థులకు సంబంధించిన జీవో నెం 77ను రద్దు చేస్తాం అని చెప్పిన నారా లోకేష్ విద్యార్థులకు ఇచ్చిన హామీలు పట్టించుకోవడం లేదు అన్నారు.గతం లో వైసిపి ప్రభుత్వం ఉన్నపుడు బటన్ నొక్కిహామీలు అమలు చేస్తుంటే, అప్పుడు చంద్రబాబు నాయుడు, ముసలి వాళ్ళు కూడ బటన్ నొక్కుతారు అని ఆ ప్రభుత్వాన్ని అవహేళనగా మాట్లాడారు కానీ ఇప్పుడు హామీలు అమలు చేయలేని కూటమి ప్రభుత్వానిది మోసపూరిత ప్రభుత్వం కాదా అమృత్ తేజ ప్రశ్నించారు.ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాల అమలులో ప్రజలకు ఇచ్చిన మాటలను నిలబెట్టుకోవాలని అన్నారు. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయకుంటే జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు,దీక్షలు చేస్తాము అని హెచ్చరిస్తున్నం.

## మండలంలో వర్మీకంపోస్టు తయారీ

**జమ్మలమడుగు, జనవరి 28, ప్రభాతవార్త:**



మైలవరం మండలం వేపరాల మరియు దొమ్మర నంద్యాల గ్రామ పంచాయతీలో ఉన్న చెత్త నుంచి సంపద తయారీ కేంద్రంలో మంగళవారం వానపాములను వర్మీ తొట్టిలో వదలడం జరిగింది. ఈ వానపాముల ద్వారా గ్రామ పంచాయతీ నుంచి వచ్చే తడి చెత్త ద్వారా వర్మీకంపోస్టు తయారు చేసి వాటిని రైతులకు అమ్మి వాటి ద్వారా వచ్చే ఆదాయాన్ని గ్రామ పంచాయతీ అవసరాలకు ఉపయోగించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో జమ్మలమడుగు డివిజనల్ పంచాయతీ అధికారి తిమ్మక్క, మైలవరం మండల పరిషత్ అభివృద్ధి అధికారి రామచంద్రారెడ్డి, వేపరాల మరియు దొమ్మర నంద్యాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఎన్‌సిసి విద్యార్థులను అభినందించిన మంత్రి

**రాయచోటి, జనవరి 28 ప్రభాతవార్త**



76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో ప్రతిభ కనబరిచిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్సిసి విద్యార్థుల లను మంగళవారం మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రదాయాలు మాట్లాడుతూ ప్రభుత్వం విజయవాడలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన గౌరవ రాష్ట్ర గవర్నర్ శ్రీ అబ్దుల్ నజీర్‌కి గౌరవ వందనం సమర్పించే ఎన్సిసి క్యాడేట్ల బృందంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల రాయచోటి నుంచి ఇద్దరు విద్యార్థులు బాలకృష్ణ మరియు జ్ఞాన వర్షిత లు ఎంపికఅయ్యి చక్కటి ప్రతిభ కనపరిచారన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల, రాయచోటి ఎన్సిసి విద్యార్థులకు రాష్ట్రస్థాయిలో గుర్తింపురావడం, కళాశాలకు ఎంతో గర్వకారణమని మంత్రి తెలియజేశారు. అంతేకాకుండా అన్నమయ్య జిల్లా గణతంత్ర దినోత్సవ వేడుకల్లో కలెక్టర్‌కి, గౌరవ వందనం సమర్పించిన కంటిన్జెంట్లలో, బెస్ట్ కంటిన్జెంట్ అవార్డ్ మరియు కప్‌ను, రాయచోటి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్సిసి విద్యార్థులు దక్కించుకోవడం అభినందనీయమన్నారు.

## పశువులకు ఢీవార్మింగ్ మందులు పంపిణీ

**గుర్రంకొండ, జనవరి 28, ప్రభాతవార్త**



మండలంలోని మర్రిమాకులపల్లిగ్రామం శింగంవారిపల్లిలో పశువులకు ఢీవార్మింగ్ మందులను మంగళవారం పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం టిడిపి నాయకులు హిమకుమార్‌రెడ్డి, యశశ్వికుమార్‌రెడ్డిల అధ్వర్యంలో పశువులకు ఢీవార్మింగ్ మందులు, నట్టలనివారన మందులు వేయడం జరిగింది. పశువులకు అన్ని రకాల మందులుతోపాటు, పెరుగుమందు, సూలు ఆవులకు చికిత్సలు చేయడం జరిగింది. ఈ పల్లెలోని సుమారు 100 ఆవులకు పైగా చికిత్సలు తోపాటు నట్టల నివారన మందులు పంపిణీ చేయడం జరిగింది. రైతులు ఈ సదావకాశాన్ని సద్దినియోగం చేసుకోవాలని పశువైద్యాధికారి సునీల్‌నాయక్ రైతులకు సూచించారు.

## కనసానివారిపల్లెలో కార్పెంటర్ ఆత్మహత్య

**కురబలకోట, జనవరి 28 ప్రభాతవార్త :**

కురబలకోట మండలం కనసానివారిపల్లెలో కార్పెంటర్ రవి(23) ఆత్మహత్య చేసుకొన్నాడు. కనసానివారిపల్లెలో రవి తల్లి పేరుతో ఉన్న ఇంటిస్థలాన్ని ఇదే గ్రామానికిచెందిన కబ్జా చేశాడు. ఈ విషయంపై కబ్జా చేసిన వ్యక్తిని రవి తల్లి ప్రశ్నించగా దుర్భాషలాడారు. ఇది జీర్ణించుకోలేని రవి మనస్థాపానికి గురై ఇంటిలో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ముదివేడు పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం మదనపల్లె జిల్లా ఆసుపత్రికి తరలించారు. కేసు దర్యాప్తులో ఉంది.

## పది మద్యం బాటిల్స్ స్వాధీనం వ్యక్తి పై కేసు నమోదు

**కమలాపురం జనవరి 28 ప్రభాతవార్త**

కమలాపురం నగర పంచాయతీ పరిధిలో రైల్వే గేటు వద్ద కమలాపురం టౌన్ కు చెందిన రాజశేఖర్ మద్యం అమ్ముతుండగా కమలాపురం ఎస్సై ప్రతాప్ రెడ్డి తమ సిబ్బందితో వెళ్లి అతనిని పట్టుకుని అతని వద్ద నుండి పది మద్యం బాటిల్స్ ను స్వాధీన పరుచుకుని, అతని పై కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు.

# పరిసరాల పరిశుభ్రత మనందరిదీ



కమలాపురం జనవరి 28 ప్రభాతవార్త

కమలాపురం నగర పంచాయతీలోని ఎంపీడీవో కార్యాలయ సభ భవన్‌లో మండల సర్వసభ్య సమావేశం మండల అధ్యక్షురాలు గండేభారతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పుత్ర. కృష్ణ చైతన్య రెడ్డి పాల్గొన్నారు. మండల సర్వ సభ్య సమావేశానికి మండలం నుంచి ప్రతి మండల అధికారులు సమీక్ష సమావేశం నిర్వహించారు. అన్ని శాఖల అధికారుల వారి యొక్క శాఖల పనితీరు పట్ల జరుగుతున్నటువంటి విషయాలు వివరించారు. ఈ సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలోని గ్రామాలలో ప్రజా ప్రతినిధులు అధికారులు అందరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా ప్రజలను చైతన్యవంతులను చేసి పరిసరాలను శుభ్రంగా ఉండేటట్లు అందరూ సమిష్టిగా కృషి చేయాలని ఎమ్మెల్యే అన్నారు. అధికారులందరూ కూడా ప్రజల అభివృద్ధికి అవసరమైనటువంటి పనులకు తమ యొక్క సహాయ సహకారాలు అందించాలని కోరారు. మండల అభివృద్ధికి ప్రతి ఒక్క అధికారి కృషి చేసి కమలాపురం నియోజకవర్గం ఆదర్శవంతమైనటువంటి నియోజకవర్గం గా తీర్చిదిద్దాలని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ సుబ్బారెడ్డి, తాసిల్దార్ శివర్నారెడ్డి, ఎంపీడీవో జ్యోతి, జడ్పిటిసి సుమిత్ర రాజశేఖర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ చెన్నకేశవరెడ్డి, టిడిపి మండలాధ్యక్షుడు రాఘవరెడ్డి, వివిధ శాఖ అధికారులు నాయకులు సర్పంచులు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ జంబోరి వేడుకలకు విద్యార్థులు



సంబేపల్లి జనవరి 28 ప్రభాతవార్త

తమిళనాడులోని తిరుచురాపల్లిలో నిర్వహించనున్న స్కౌట్స్ అండ్ గైడ్స్ డైమండ్ జూబ్లీ జంబోరి వేడుకలకు అన్నమయ్య జిల్లా సంబేపల్లి మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన స్కౌట్స్ విద్యార్థులు మంగళవారం తరలివెళ్లారు. దేశంలోని వివిధ రాష్ట్రాల నుండే కాకుండా ఇతర దేశాల నుండి దాదాపు 25 వేల మంది హాజరయ్యే ఈ వేడుకలను ఈనెల 28వ తేదీ నుండి ఫిబ్రవరి 3వ తేదీ వరకు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా జిల్లా సెక్రెటరీ మడితాటి నరసింహారెడ్డి మాట్లాడుతూ స్కౌట్స్ అండ్ గైడ్స్ నందు 4 సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే జాతీయ జంబోరి అనేది విద్యార్థులకు ఒక పండుగ లాంటిదన్నారు. ఇలాంటి జాతీయ జెంబోరి వేడుకలకు మా విద్యార్థులు వెళ్లడం చాలా ఆనందంగా ఉందన్నారు ఇందులో ఇతర దేశాలతో పాటు దేశంలోని వివిధ రాష్ట్రాల సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శన, ఫుడ్ ఎగ్జిబిషన్, మార్చ్ ఫాస్ట్, యోగ, క్యాంప్ ఫైర్ తదితర విభాగాల్లో విద్యార్థుల మధ్య పోటీ ఉంటుందన్నారు. ఈ జంబోరి వేడుకలకు అన్నమయ్య జిల్లా నుండి 6 మంది విద్యార్థులను ఎంపిక చేసి పంపడం జరిగిందన్నారు.

# వ్యక్తిగత విమర్శలు చేయడం వైసీపీకి తగదు



ప్రొద్దుటూరు జనవరి 28 ప్రభాతవార్త

గత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనలో జరిగిన అసాంఘిక కార్యకలాపాలపై ప్రశ్నించిన నాయకులపై వ్యక్తిగత విమర్శలు చేయడం వైసీపీకి తగదని టీడీపీ నాయకులు ఇవి సుధాకర్ రెడ్డి మురళీధర్ రెడ్డిలు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక నెహ్రూ రోడ్డు లోని టిడిపి కార్యాలయంలో వారు విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ తాము వైసిపి హయాంలో ప్రొద్దుటూరులో జరిగిన అసాంఘిక కార్యకలాపాలపై, ఆర్.బి.కె. పేరుతో చేసిన ఆక్రమణలు, అక్రమార్జన పై ప్రశ్నిస్తే వైస్ ఛైర్మన్ పాతకోట బంగారురెడ్డి మాత్రం తనను రాంజత్మలానితో పోలుస్తూ వ్యంగ్యంగా విమర్శించారన్నారు. తాను కూడా ఆయనలా న్యాయవాదినైనా, ఆయనతో పోల్చడం సరికాదన్నారు. వైసిపి పాలనలో రిక్రియేషన్ క్లబ్ లకు అనుమతులు ఇవ్వకుండా వైసిపి నాయకులు ప్రవేట్ క్లబ్లు నడిపిన మాట వాస్తవం కాదా అన్నారు. జార్జ్ కారొనేషన్ క్లబ్ రూములకు తాము బాడుగ చెల్లిస్తున్నామని స్పష్టం చేశారు. రాజకీయాల్లో శాశ్వత మిత్రులు, శాశ్వత శత్రువులు వుండరని స్పష్టం చేశారు. భవిష్యత్తులో ప్రొద్దుటూరులో వైసిపి అక్రమాలపై కరపత్రం వేసి ప్రజలకు తెలుపుతామన్నారు. టిడిపి నాయకులు వద్ది బాలుడు మాట్లాడుతూ తాను బంధుత్వం తో ఒక పెళ్ళి లో దిగిన ఫోటోను చూపి తనకు ఆ వ్యక్తి అసాంఘిక కార్యకలాపాలలో వాట వుందని మున్సిపల్ వైస్ ఛైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి వ్యాఖ్యానించడం అవివేకమన్నారు. తాను ఏనాడూ రాజకీయ ప్రత్యర్థులను రాజకీయంగా కానీ, వ్యక్తిగతంగా కానీ విమర్శించలేదని, తాను విమర్శించాల్సి వస్తే తన వద్ద చిట్టా వుందని స్పష్టం చేశారు. అనంతరం కౌన్సిలర్ వంగనూరు మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ డ్రగ్స్ మాఫియా తో వైసిపి నాయకులకు సంబంధాలున్నాయని తాము ఆరోపిస్తే తిరిగి తనను వైస్ ఛైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి నిందించడం సరికాదన్నారు. అటువంటి ఫోటోలు తన వద్ద కూడా వున్నాయని తాను సందర్భానుసారం చూపిస్తానని తెలిపారు. మార్కెట్ విషయాన్ని పదే పదే ప్రస్తావించే మీరు ఆ మార్కెట్ వ్యాపారుల నుండి అక్రమంగా వసూలు చేసిన సొమ్ముతో మార్కెట్ పూర్తి చేయాలని తెలిపారు. అనంతరం టిడిపి నాయకులు పగిడాల దస్తగిరి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో వైసిపి వారు చేసిన అసాంఘిక కార్యకలాపాలనే టిడిపి వారికి ఆపాదించి ప్రశ్నిస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా ఇటువంటి చర్యలు మాని ప్రజా సమస్యలపై ప్రశ్నించాలని తెలిపారు.

# రాష్ట్రమంత్రిని కలిసిన సంబేపల్లి తహసిల్దార్

సంబేపల్లి, జనవరి 28 ప్రభాతవార్త:



రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని సంబేపల్లి తహసిల్దార్ గా ఈనెల 24వ తేదీనా బాధ్యతలు స్వీకరించిన సుబ్రహ్మణ్యం రెడ్డి, మంగళవారం బోరెడ్డిగారి పల్లెలోని మంత్రి నివాసం నందు మంత్రివర్యులకు పూల బొకే అందజేసి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ సంబేపల్లి మండలంలో రెవిన్యూ సిబ్బంది రైతుల భూ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. మండలంలో శాశ్విత భూ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు.

# ప్రతి రైతు ఈ కేవైసీ చేయించుకోవాలి

కలకడ జనవరి 28 ప్రభాతవార్త ః



ప్రతి రైతు ఈ కేవైసీ తప్పని సరిగా చేయించుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి చంద్రనాయక్ సూచించారు. మంగళవారం మండలంలోని కే దొడ్డిపల్లి పంచాయతీలో పొలం పిలుస్తుంది కార్యక్రమానికి హాజరైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామంలోని రైతులు తమ తమ పొలాలకు సంబంధించిన ఈ కేవైసీ చేసుకొని రైతులకున్న సమస్యలను పంటలపై రావలసిన రైతులు వందే ఎందుకు సంబంధిత అధికారులను సంప్రదించాలని సూచించారు. ఉలవ పంట యొక్క రికార్డులను క్షేత్రస్థాయిలో దిగుపాలెం, దేవులపల్లి, ముడియంవారిపల్లి, దొడ్డిపల్లి గ్రామాలలో తని ఖీలు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా టెక్నికల్ ఏవో వెం కట మోహన్, మండల వ్యవసాయ అధికారిని ఎంవి లావణ్య ,రైతు సేవ సిబ్బంది అమృత్ కుమార్ రెడ్డి, శ్రావణ్ కుమార్, రెడ్డి కుమార్, మరియు రైతులు తదితరులు పాల్గొన్నట్లు తెలిపారు.

# చెన్నుపల్లి గ్రామ పొలాల పరిశీలన

పోరుమామిళ్ల రూరల్, జనవరి 28 ప్రభాతవార్త:

కలసపాడు మండలం చెన్నుపల్లి గ్రామ దళితులకు పట్టాలు పాస్ బుక్కులు ఇచ్చి ఉన్నారని వారికి వెంటనే సబ్ డివిజన్ జరిపి హద్దులు చూపించమని ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్‌ని కలిసి చెన్నుపల్లి దళితులకు న్యాయం జరిపించమని నేషనల్ హ్యూమన్ రైట్స్ మరియు అంబేద్కర్ సేన రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ముత్యాల ప్రసాద్ రావు విన్నపం చేశారు. కలెక్టర్ ఆదేశాల ప్రకారం మంగళవారం బద్వేల్ రెవెన్యూ డివిజనల్ అధికారి చంద్రమోహన్ పొలాలను పరిశీలించి దీర్ఘ కాలంగా ఉన్న సబ్ డివిజన్ సమస్యను వెంటనే పరిశీలించి దళితులకు సబ్ డివిజన్ జరిపించి హద్దులు చూపించమని ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రంతు, తాసిల్దార్ మధురవాణి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ సింధుజ, మండల డిప్యూటీ తహసిల్దార్ మోహన్ రాజ్, మండల సర్వేయర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎంపీడీవో అధ్యక్షతన సర్వసభ సమావేశం

పోరుమామిళ్ల రూరల్, జనవరి 28 ప్రభాతవార్త :

మండలం సర్వసభ సమావేశం ఎంపీడీవో రమణారెడ్డి అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బద్వేలు శాసనసభ్యురాలు డాక్టర్ దాసరి సుధా పాల్గొని మాట్లాడుతూ ప్రజలు సమస్యలను అధికార దృష్టికి తెచ్చినప్పుడు అధికారులు సమన్వయంతో పనిచేసి మండల అభివృద్ధికి సహకరించాలన్నారు. అనంతరం మండల ఉపాధ్యక్షులు సీఎం భాష మాట్లాడుతూ రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని నీటి సమస్య లేకుండా చూడాలని అధికారులను కోరారు. పోరుమామిళ్లలోని మా లకత్వ ఆక్రమణకు గురైందని దానిని పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డికి సూచించారు. కోర్టులో పెండింగ్‌లో ఉన్న భూములను రెవెన్యూ అధికారులు ఎలా జోక్యం చేసుకుంటారని జెడ్పిటిసి ముత్యాల ప్రసాద్ అడిగారు. అగ్రికల్చర్ ఏమో ఎప్పుడూ అందుబాటులో ఉండడం లేదని ప్రభుత్వ కార్యక్రమాలు నిర్వహించడంలో అల సత్యం చూపిస్తున్నారని అలాగే కేవలం మండల సర్వసభ్య సమావేశం లో మాత్రమే కనిపించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, ఆయా శాఖల కు సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.

# ప్రజలకు అందుబాటులో నీరు

పీలేరు జనవరి 28 ప్రభాతవార్త ః



స్థానిక తాసిల్దార్ అధ్యక్షతన జనవరి 10వ తేదీన జరిగిన విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీలో ప్రజా సంఘాలు మరియు ప్రజలు అనేక సమస్యలను లేవనెత్తారు. ఇందులో భాగంగా పీలేరులో ప్రతి మంగళవారం జరుగు సంతలో రైతులకు వ్యాపారస్తులకు ప్రజలకు అందుబాటులో నీరు ఉంచాలని ప్రస్తావించారు. ఈ సమావేశం అనంతరం జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులైన బోధి షావలి పీలేరు పంచాయతీ ఈవో గారైన గురు మోహన్‌ను సంప్రదించి త్వరగా దిగిన ఈ సమస్యను పరిష్కరించాలని కోరడమైనది. ఇందులో భాగంగా పంచాయతీ ఈవో గురు మోహన్ వెంటనే స్పందించి సంతలో ఉన్న ఖాళీ ప్రదేశాన్ని జెసిబి తో శుభ్రపరచడంతోపాటు సంత జరుగు రోజు వచ్చే ప్రజల సౌకర్యార్థం మట్టి కుండలను ఉంచి నీటి సౌకర్యాన్ని కల్పించడం జరిగింది. ఇదేవిధంగా పీలేరు మండల అధికారులను సమన్వయ పరచుకొని ప్రజల సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కార దిశగా కృషి చేస్తామని జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బోధిషా వలి అన్నారు.

# ఉల్లాస్ కార్యక్రమం ద్వారా 100 అక్షరాస్యత



తంబళ్లపల్లె జనవరి 28 ప్రభాతవార్త ః

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉల్లాస్ కార్యక్రమం ద్వారా 100 అక్షరాస్యత సాధనే లక్ష్యంగా పనిచేయాలని వివో సభ్యులకు ఏపీఎం గంగాధర్ సూచించారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో మండలంలోని వివో సభ్యులు, సంఘమిత్రలకు వయోజన విద్య పై ఒక్కరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ త్యాగరాజు మాట్లాడుతూ మండలంలోని 21 పంచాయతీలలో నిరక్షరాస్యులను గుర్తించామని వారికి వివో సభ్యులు, సంఘమిత్రలు ప్రతిరోజు గంటపాటు చదువు చెప్పాలని సూచించారు. ప్రతి ఒక్కరూ చదువుకోవాలని ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చాల్సిన బాధ్యత మనపై ఉందని ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసి మండలములో సంపూర్ణ అక్షరాస్యత సాధనకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఓ థామస్ రాజా, ఈఓఆర్డి దిలీప్ కుమార్ నాయక్, సీనియర్ అసిస్టెంట్ బాలకృష్ణ నాయక్, మండల సమైక్య అధ్యక్షురాలు రామలక్ష్మమ్మ, మండలంలోని సీసీలు సంఘమిత్రలు, వివో లీడర్లు పాల్గొన్నారు.

# హెల్మెట్ ధరించండి ప్రాణాలు కాపాడుకోండి

ప్రొద్దుటూరు రూరల్, జనవరి 28 ప్రభాతవార్త ః



రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా రహదారి ప్రమాదాల నివారణ లక్ష్యంగా మంగళవారం ప్రొద్దుటూరు పట్టణంలో పోలీసు అధికారులు, ట్రాఫిక్ పోలీసులు, రవాణా శాఖ అధికారులు, మహిళా పోలీసులు, వాలంటీర్లతో కలిసి హెల్మెట్ ధరించి ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించి, ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ యొక్క ఆవశ్యకత గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రొద్దుటూరు డి.ఎస్.పి పి.భావన మాట్లాడుతూ హెల్మెట్ లేకుండా వాహనాలు నడుపుతూ ఎక్కువ మంది తలకు గాయం కావడం వల్లే చనిపోతున్నారని, వాటి వలన ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని, హెల్మెట్ ధారణతో ప్రమాదాల నుండి రక్షణ పొందవచ్చన్నారు. కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ మల్లిఖార్జున, ట్రాఫిక్ సి.ఐ దేవకిరణ్, ప్రొద్దుటూరు వన్ టౌన్ సి.ఐ రామకృష్ణారెడ్డి, టూ టౌన్ సి.ఐ యుగంధర్, త్రీ టౌన్ సి.ఐ గోవింద రెడ్డి, ఆర్టీవో మురళి, మహిళా పోలీసులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# హెల్మెట్ ఒక రక్షణ కవచం

రాయచోటి జనవరి 28 ప్రభాతవార్త

వాహనదారులు హెల్మెట్ ధరించకపోవడంతో చాలా మంది రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోతున్నారని, హెల్మెట్ ధరించి వాహనాలు నడపటం వలన ఒక రక్షణ కవచంలా ఉపయోగపడుతుందన్నారు రాయచోటి అర్బన్ యస్ ఐ నరసింహ రెడ్డి.రోడ్డు భద్రత మాసోత్సవలలో బాగంగా ఎస్పి విద్యాసాగర్ నాయుడు,డిఎస్పి కృష్ణ మోహన్ ఆదేశాలు మేరకు అర్బన్ సి ఐ చంద్ర శేఖర్ అద్వర్యంలో స్పెషల్ పార్టీతో కలిసి గాలివీడు రోడ్డులో వాహనాలు తనిఖీలు నిర్వహించి,హెల్మెట్ వాడకం పై అగవాహన కల్పించారు.అదే విదంగా వాహనదారులకు వాహనాలకు సంబంధించిన రికార్డులను కుడా కలిగి ఉండాలన్నారు. నిబందనలు అతిక్రమించిన వారి పై జరిమానాలు వేయడం జరిగింది.ఈ సందర్బంగా వారు మాట్లాడుతు అతివేగం ప్రమాదకరం అని వేగ నియంత్రణతో పాటు జాగ్రత్తలు పాటించి వాహనాలు నడపాలన్నారు .మద్యం సేవించి వాహనాలు డ్రైవ్ చేయడం నేరమని అలా చేసిన యెడల చట్ట రిత్యా సిక్షార్హులు అవుతారన్నారు.



# ఏఎస్పీని సత్కరించిన మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి



(అన్నమయ్య ప్రతినిధి ప్రభాతవార్త )

రాజంపేట ఏఎస్పీ మనోజ్ రామ్నాథ్ హెగ్డేను మంగళవారం మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి సభ్యులు కలిసి సత్కరించారు. ఈ సందర్భంగా మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి క్యాలెండర్ను ఆవిష్కరించారు. రాజంపేట అడిషనల్ సూపరిడెంట్ ఆఫ్ పోలీస్ హెగ్డే మాట్లాడుతూ భారతదేశము భిన్న మతాలు భిన్న సంస్కృతులతో అలలాడే స్వర్గసీమ అన్నారు. రాజంపేట నియోజకవర్గ మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు, ఆల్బదర్ మసీదు అధ్యక్షులు గండికోట గుల్జార్ భాష మాట్లాడుతూ. రాజంపేటలో మొట్టమొదటిసారి ఐపీఎస్ రాజంపేటకు రావడము ఎంతో సంతోషించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో రాజంపేట మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితికి చెందిన అబ్దుల్ రజాక్. మదీనా ఆదిల్. షేక్ బుజ్జి కమల్. సైకిల్ జావిద్. టీచర్ జాఫర్, ఆల్బదర్ మసీదు కార్యవర్గ సభ్యులు షేక్ చాంద్ భాషా. టంగుటూరు భాష, షేక్ అన్వర్ భాష, షేక్ నజీర్ భాషలు పాల్గొన్నారు.

# వ్యక్తిగత విమర్శలు మాని ప్రజాసమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టండి

ప్రొద్దుటూరు జనవరి 28 ప్రభాతవార్త



నియోజకవర్గంలో అధికార, విపక్ష నాయకులు వ్యక్తిగత విమర్శలు మాని ప్రజా సమస్యల పరిష్కారం పట్ల దృష్టి పెట్టాలని నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ కోఆర్డినేటర్ ఎస్ ఇర్ఫాన్‌భాష సూచించారు. మంగళవారం తన కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల అధికార విపక్ష నాయకులు పదేపదే అసాంఘిక కార్యకలాపాలపై ఒకరిపై ఒకరు వ్యక్తిగత దూషణలు చేసుకుంటూ ప్రజలు అసహ్యించుకునేలా వ్యవహరించడం బాధాకరమన్నారు. నియోజకవర్గంలో జరుగుతున్న అసాంఘిక కార్యకలాపాలను గుడ్డు చప్పుడు కాకుండా అణచి వేయాల్సిన అవసరం ఉండగా బహిర్గతంగా వ్యక్తిగత విమర్శలు చేసుకోవడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ప్రొద్దుటూరులో మంచినీరు పారిశుద్ధ్య సమస్య, దోమల బెడద, ట్రాఫిక్ సమస్య, ఇళ్లపట్టాల సమస్యలు లాంటి ఎన్నో సమస్యలు ఉన్నా వాటిపై దృష్టి పెట్టడం లేదన్నారు ప్రజా సమస్యలు గాలికి వదిలేసి అసాంఘిక కార్యకలాపాలపై చేస్తున్న వ్యక్తిగత విమర్శలు పరోక్షంగా యువతను ప్రేరేపితం చేసేలా ఉన్నాయని విమర్శించారు. ప్రభుత్వాలు మారినా టిడిపి వైసిపి నాయకులు రహస్య మిత్రులుగా ఉంటూ తమ పనులను చక్కబెట్టుకుంటున్నారని విమర్శించారు. అధికార విపక్ష నాయకుల వ్యవహార శైలిని ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఇప్పటికైనా వ్యక్తిగత విమర్శలు మాని ప్రజలకు అవసరమైన సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలన్నారు.

# ఆటో స్టాండ్‌ను యధావిధిగా కొనసాగించాలి

కడప కార్పొరేషన్ జనవరి 28 ప్రభాతవార్త:



ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఆటో స్టాండ్‌ను యధావిధిగా కొనసాగించాలని వైయస్సార్ టియుసి కడప నగర అధ్యక్షుడు నంద్యాల నాగరాజు ఆర్టీసీ అధికారులను కోరారు. లేని ఎడల పోరాటం చేస్తామన్నారు. ఈ మేరకు కడప ఆర్టీసీ డిపో మేనేజర్‌ని వైయస్ఆర్టియుసి కడప జిల్లా అధ్యక్షుడు మల్లూరు జాషువా, కడప నగర అధ్యక్షుడు నంద్యాల నాగరాజులు కలిశారు. ఆటో వర్కర్ల సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆటో కార్మికుల జీవనోపాధికి ఉపయుక్తంగా ఉన్న ఆటో స్టాండ్‌ను ఆర్టీసీ బస్టాండ్ వద్ద కొనసాగించాలని కోరారు. కార్యక్రమంలో ఆటో స్టాండ్ యూనియన్ అధ్యక్షులు రామాంజనేయులు, ఆటో కార్మికులు పాల్గొన్నారు.

# ఔట్సోర్సింగ్ వర్కర్స్ వేతనాలను పెంచండి



కడప కార్పొరేషన్ జనవరి 28 ప్రభతవార్త:

కడప నగరపాలక సంస్థలో ఏళ్ల తరబడి పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ వర్కర్స్ చాలీచాలని జీతాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇస్తున్న వేతనం సరిపోక అప్పులు చేయవలసి వస్తుందని అవుట్సోర్సింగ్ ఉద్యోగులు అజాముద్దీన్, ఎస్ఎండి.ఖాసీం, రామసుబ్బారెడ్డి, ఆనంద్ లు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం కడప నగరపాలక సంస్థ ఎదుట విలేకరులతో వారు మాట్లాడుతూ రూ.13 వేల జీతం ఏమాత్రం సరిపోవడం లేదన్నారు. నిత్యవసర సరుకులు పెరిగిపోయాయని చెప్పారు. ఇంజనీరింగ్ సెక్షన్ లో 350 మంది ఔట్సోర్సింగ్లుగా ఏళ్ల తరబడి పనిచేస్తున్నామని చెప్పారు. శానిటేషన్ వర్కర్స్ ఇస్తున్న జీవో ప్రకారం ఔట్సోర్సింగ్ వర్కర్లకు కూడా జీతాలు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. సమాన పనికి సమాన వేతనం అందించాలని కూడా ప్రార్థించారు. కార్యక్రమంలో రమేష్, ఎస్వి.రమణ తదితర ఔట్సోర్సింగ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# రైతులకు ఏఎంసీ, జిగురు అట్టల పంపిణీ



రైల్వేకోడూరు జనవరి 28 ప్రభాతవార్త:

డాక్టర్ వైఎస్ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయం పరిధిలోని అనంతరాజు పేట ఉద్యాన పరిశోధన స్థానం ఆధ్వర్యంలో రైతులకు మంగళ వారం అర్కా మైక్రోబియల్ కన్సారియం ( ఏఎంసీ), జిగురు అట్టలు పంపిణీ చేశారు. ఎస్సీ ఉప ప్రణాళిక పథకం, అఖిల భారత సమన్వయ పథకంల క్రింద 20 మంది రైల్వేకోడూరు మండలం ఓబన్నపేట గ్రామంలో రైతులకు అందించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు సందీప్ నాయక్, యోహాన్ మాట్లాడుతూ బొప్పాయి పంట తరువాత ఎకరాకు 15 నుంచి 20 చొప్పున జిగురు అట్టలు అడుగు ఎత్తున పెట్టడం వల్ల రసం పీల్చే పురుగుల ఉధృతి తగ్గించవచ్చన్నారు. ఏఎంసీ జీవన ఎరువును 1 కేజీ 100 కేజీల పశువుల ఎరువుతో కలిపి మొక్కల మొదళ్ల వద్ద వేయడం వల్ల మొక్కకి పోషకాలు అందుతాయన్నారు.కార్యక్రమంలో ఏడిఏ కవిత, మండల వ్యవసాయ, ఉద్యాన అధికారులు సుధాకర్, భాస్కర్, ఉద్యాన అధికారులు లక్ష్మినారాయణ, సుధాకర్‌వర్మ పాల్గొన్నారు.

# మహిళను వేధింపులకు గురిచేస్తున్న వ్యక్తిపై కేసు నమోదు

రామసముద్రం జనవరి 28ప్రభాతవార్త

రామసముద్రం మండలకేంద్రం దిగువ హరిజనవాడకు చెందిన కృష్ణప్ప కుమారుడు మహేష్ పై మహిళా వేధింపుల కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెంక టసుబ్బయ్య తెలిపారు. బోయవీధికి చెందిన జీవన్ కుమార్,నాగలక్ష్మి దంపతుల కుమార్తె ను మహేష్ వెంటబడుతూ లైంగికంగా వేధిస్తున్నాడని తల్లి నాగలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# మంత్రిని కలిసిన కడప డీఈవో



చిన్నమండెం, జనవరి 28 ప్రభాతవార్త :

కడప డీఈవో షేక్ శంషావుద్దీన్ మంగళవారం మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని మంత్రి నివాసం నందు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి మడ్డిపల్లి రాంప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి అధిక నిధులు ఖర్చు చేస్తుందని విద్యాశాఖ అధికారులు విద్యాబివృద్ధికి ప్రత్యేక శ్రద్ధచూపాలని తెలిపారు.

# ట్రాఫిక్ సమస్యపై వినతి



ప్రొద్దుటూరు అర్బన్, జనవరి 28 ప్రభాతవార్త :

స్థానిక డిఎస్పి కార్యాలయం నందు డిప్యూటీ సూపరిడెంట్ ఆఫ్ పోలీస్ నూతన బాధ్యతలు చేపట్టిన పుతి భావనకి మూమెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ సలీం, ఎంపీజే రాయలసీమ ఇంచార్జ్ ఎండి అయూబ్‌ఖాన్, సభ్యులు కలిసి పట్టణంలో ట్రాఫిక్ సమస్య ఎక్కువగా ఉందని, సిగ్నల్ పడినప్పుడు కూడా వెహికల్స్ వెళ్లడం వలన ఇబ్బందులు గురవుతున్నారని, అలాగే యువత రాత్రి సమయంలో బైక్‌రైడింగ్ చేస్తూ కేకలు అరుపులతో వీధి వాసులకు భయభ్రాంతులు చేస్తున్నారని, ఉదయం పూట పాత బస్టాండ్ దగ్గర దూర ప్రాంతాల నుంచి వచ్చిన బస్సులకు ఆటోలు ఒకరి తర్వాత ఒకరు వచ్చి అడ్డదిడ్డంగా ఆటోలు పెట్టి ట్రాఫిక్ స్తంభింపచేస్తున్నారని ఈ సమస్య వల్ల ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. కాబట్టి డిఎస్పి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయాన్ని విన్న డిఎస్పి భావన సానుకూలంగా స్పందించి సమస్యలు పరిష్కరించడానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులు గజ్జల వెంకటేశ్వర్‌రెడ్డి, ఎంపీజే జిల్లా అధ్యక్షులు జాకీర్ ఉమ్రి, పట్టణ అధ్యక్షులు హుస్సేన్ బాషా. ఉపాధ్యక్షులు నజీర్ అహమ్మద్, సభ్యులు, ముక్తి యార్, అల్లా బకాష్, కమల్ బాషా,ఫరాన్ పాల్గొన్నారు.

# నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చి దిద్దండి



చిన్నమండెం జనవరి 28 ప్రభాతవార్త:

నిరక్షరాస్యులను అక్షరాసులుగా తీర్చి దిద్దాలని ఎంపిడిఓ శేఖర్ నాయక్ పేర్కొన్నారు. ఎంపిడిఓ ఆద్వర్యంలో మంగళవారం వయోజన వాలంటీర్స్ కు ఒక రోజు శిక్షణ కార్యక్రమం జరిగినది. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ మన మండలంలో మొత్తం 380 నిరక్షయ రాసులు గలరు. వీరికి చదువు చెప్పడానికి 38 మందిని వాలంటీర్స్ టీచర్స్ గుర్తించడం జరిగగిందని నిరక్ష్యరాసులకు (వయోజనులు) చదువు చెప్పడంలో పద్ధతులను గురించి వివరించడం జరిగింది వాలంటీర్ టీచర్స్ కు ఒక హ్యాండ్ బుక్, నిరక్ష్యరాసులకు ఒక వాచకం, హాజరు రిజిస్టర్,2025 క్యాలెండర్ పంపిణీ చేయడం జరిగింది. అన్ని కేంద్రాలు ఈ రోజు నుండే పని చేయాలని కోరడమైనది.ఈ కార్యక్రమంలో ఏపియం రెడ్డెమ్మ, వెలుగు సిసిలు, వయోజన సూపరైజర్లు, వాలంటీర్లు పాల్గొన్నారు.

# మీ సేవా కేంద్రాల ఆకస్మిక తనిఖీ



రాయచోటి జనవరి 28 ప్రభాతవార్త

మీ సేవా కేంద్రాల్లో ప్రభుత్వం నిర్ణయించిన రుసుము కంటే ఎక్కువ మొత్తం వసూలు చేస్తున్నారనే ఫిర్యాదులు రావడంతో మాసాపేట మీ సేవా కేంద్రం, రాయచోటి పట్టణంలోని పలు మీ సేవా కేంద్రాల్లో రాయచోటి తహశీల్దార్ పుల్లారెడ్డి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ప్రభుత్వం నిర్ణయించిన సేవా రుసుము కంటే అధికంగా డబ్బులు వసూలు చేస్తే మీ సేవా కేంద్రాలు రద్దు చేస్తామని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో తహశీల్దార్ తో పాటు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ప్రశాంతి, పలువురు రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# అన్నమాచార్యలో NCC శిక్షణ శిబిరం



(అన్నమయ్య ప్రతినిధి ప్రభాతవార్త)

అన్నమాచార్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్‌లో మంగళవారం నుండి మూడు రోజుల పాటు ఎన్సీసీ శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నారు. ఈ శిక్షణ కార్యక్రమం, ఫిబ్రవరిలో జరగనున్న ఎన్సీసీ బి అండ్‌సి సర్టిఫికేట్ పరీక్షల కోసం విద్యార్థులను సన్నద్ధం చేయడంలో ప్రధానంగా దోహదపడనుంది. ఈ శిబిరానికి 5 ఆంధ్రా గర్ల్స్ బ్యాటాలియన్కు చెందిన తిరుపతి నుండి నాయబ్ సుబేదార్, వెంకటేష్, సిహెచ్ఎం కర్నాల్‌సింగ్ ప్రఖ్యాత శిక్షకులుగా వ్యవహరించారు. శిక్షణ కార్యక్రమంలో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, శారీరక దృఢత్వం, సమాజానికి సేవా ధృక్పథం అభివృద్ధి చేయడానికి అవసరమైన అంశాలపై శిక్షణ ఇచ్చారు. మూడురోజుల ఈ కార్యక్రమంలో 150కిపైగా విద్యార్థులు పాల్గొన్ననున్నారు. శిక్షణ కార్యక్రమానికి అన్నమాచార్య ట్రస్ట్ ప్రతినిధులు అభినందించారు. ఈ శిక్షణ శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించడానికి అన్నమాచార్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.ఎన్.వి. నారాయణ, వైస్ చైర్మన్ సి. యెల్లా రెడ్డి, రిజిస్ట్రార్ డాక్టర్ ఎన్. మల్లికార్జునరావు, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ బి. నాగముని, ఏఐటిఎస్ ఎన్సీసీ సీటీఓ ఎన్. దీప్తి, అసిస్టెంట్ ఫిజికల్ డైరెక్టర్ ఎస్. సైఫుల్లాలు సహకరించారు.

# ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా శరణ్ కుమార్

ప్రొద్దుటూరు జనవరి 28 ప్రభాతవార్త



అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ప్రొద్దుటూరు పట్టణానికి చెందిన శరణ్‌కుమార్ ఎన్నికయ్యారు. విశాఖపట్నం నగరంలో 43వ ఏబీవీపీ రాష్ట్ర మహా సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా శరణ్ కుమార్ మాట్లాడుతూ మాట్లాడుతూ నా పై నమ్మకం ఉంచి బాధ్యత ఇచ్చిన రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కోడూరు మల్లికార్జునకు, రాష్ట్రశాఖకి, జిల్లా శాఖకి కృతజ్ఞతలు తెలిపారు.

## లింగ వివక్షతపై అవగాహన కార్యక్రమం



**తొండూరు, జనవరి 28, ప్రభాతవార్త:**
ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తొండూరులో 76 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా డాక్టర్ ఆరిఫుల్లా, తన సిబ్బంది రంగోలి ద్వారా ఎయిడ్స్, క్షయ ముక్తి భారత్, అవయవదానం, తల్లిప్రాముఖ్యత,భేటీ బచావో,భేటీ పడావో చిత్రాలను ప్రదర్శించారు. అలాగే అంబేద్కర్ గురుకులం ఇంటర్మీడియట్ విద్యార్థినులకు డాక్టర్ ఆ రిఫుల్లా ఆధ్వర్యం లో రంగోలి ద్వారా వేసిన్ చిత్రాలను ప్రదర్శించి ఎయిడ్స్, క్షయ వ్యాధులు వచ్చే విధానం, నివారణ చర్యలు, అందుబాటులో ఉన్న చికిత్స, అవయ దానం, తల్లిపాల ప్రాముఖ్యత గురించి మరియు లింగ వివక్షత నివారణ చర్యలు గురించి ప్రదర్శించిన చిత్రాల ద్వారా విపులంగా తెలియచేశారు. ఉపాధ్యాయులు, విద్యార్థినిలు సంతృప్తి వ్యక్తం చేశారు. డాక్టర్ మాట్లాడుతూ సిబ్బంది ద్వారా వేసిన చిత్రాల ద్వారా వ్యాధుల నిర్మూలనపై అవగాహన, తల్లిపాల ప్రాముఖ్యత,భేటీ బచావో భేటీ పడావో, అవయధానం గురించి అవగాహన సఫలం అయిందని, విద్యార్థినిలు నిజ జీవితంలో పాటించి ఇతరులకు తెలియ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ రేష్మా, కమ్యూనిటీ ఆరోగ్య అధికారిణి విజయ, హెల్త్ ఎడ్యుకేటర్ మల్లయ్య, సూపర్ వైజర్ శశికళ, ఉపాధ్యాయునులు, హాస్టల్ ఏ ఎన్ ఎం సుజాత, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికుల
## మస్టర్ల గోల్‌మాల్‌పై చర్యలు తీసుకోండి
### మున్సిపల్ కౌన్సిల్ మీట్‌లో వైస్‌చైర్మెన్, ఛైర్మెన్‌లు డిమాండ్



**మదనపల్లె, జనవరి 28 ప్రభాతవార్త :**
మున్సిపల్ పారిశుద్ధ్యకార్మికుల మస్టర్ల నమోదులో జరిగిన గోల్‌మాల్‌పై చర్యలు తీసుకొని, కార్మికుల వేతనాల స్వాహాపై రికవరి చేసి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని మున్సిపల్ వైస్ ఛైర్మెన్ జింకా చలపతి, కౌన్సిలర్లు డిమాండ్ చేశారు. మంగళవారం కౌన్సిల్‌హాలులో మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం ఛైర్‌పర్సన్ మనూజారెడ్డి అధ్యక్షతన జరిగింది. తొలుత ఛైర్‌పర్సన్ మాట్లాడుతూ ప్రస్తుతం రూ.2కోట్లతో వివిధ అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, ప్రస్తుతం అజెండాలో రూ.13.50కోట్లతో అభివృద్ధి పనులకు గానూ కౌన్సిల్ ఆమోదంలో ఉంచడం జరిగిందన్నారు. పట్టణంలో ముఖ్యంగా శానిటేషన్, వీధిదీపాల మరమ్మత్తులు, నీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వార్డుల్లో ఏదైనా సమస్యలు ఉంటే కౌన్సిల్ దృష్టికి తీసుకురావాలన్నారు. అనంతరం ఛైర్‌పర్సన్ మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులకు చెల్లించే వేతనాల్లో సంబంధిత అధికారులు కోత విధిస్తున్నారని దీంతో ఎస్‌సి కార్మికులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అటెండెన్స్‌ను ఆప్‌సెంట్లుగా వేసి ఇబ్బందులు పెట్టడం భావ్యం కాదన్నారు. వారికి ఇచ్చే సోపులు, నూనె నాణ్యతగా ఉండాలన్నారు. పట్టణంలో జరిగే అభివృద్ధి పనులు క్వాంటింటి అధికారులచే పర్యవేక్షణ చేయాలన్నారు. అనంతరం కమీషనర్ ప్రమీళ మాట్లాడుతూ కౌన్సిల్ దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడ జరుగుతుందన్నారు. ప్రజాసమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తామన్నారు. కార్మికుల నిధుల దుర్వినియోగంపై కూడా విచారణ జరిపి న్యాయంచేస్తామన్నారు. ఈకార్యక్రమంలో వైస్‌ఛైర్మెన్ నూర్‌అజం, డిఈ శ్రావణి, ఆర్‌ఓ, వివిధశాఖల అధికారులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## వడ్డెరలకు అన్ని రంగాల్లో అవకాశం కల్పిస్తాం



**రాయచోటి, జనవరి28 ప్రభాత వార్త**
అన్ని రంగాలలో వెనుకబడి ఉన్న వడ్డెరలను అభివృద్ధి చేయడానికి తమ వంతు కృషి చేస్తానని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం రాయచోటి పట్టణంలోని స్టేట్ గెస్ట్ హౌస్ నందు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఏపీ వడ్డెర విద్యావంతుల వేదిక నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రాయచోటి నియోజకవర్గంలో అత్యధిక జనాభా ఉన్న కులంలో రెండు మూడు స్థానాల్లో వడ్డెర కులం ఉందన్నారు. అన్ని రంగాలలో వెనుకబడి ఉన్న వడ్డెరలను అభివృద్ధి చేసేందుకు తమ వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ వడ్డెర విద్యావంతుల వేదిక గౌరవ అధ్యక్షులు చైతన్య విద్యాసంస్థల ఏజీఎం దేరంగుల రమణయ్య, వేదిక లీగల్ అడ్వైజర్ టీ ఈశ్వర్, న్యాయవాదులు డి నాగ ముని, వేదిక రాష్ట్ర కన్వీనర్ చంద్రశేఖర్ జిల్లా ప్రధాన కార్యదర్శి మారుతి శంకర్ డాక్టర్ లక్ష్మీప్రసాద్, ఉపాధ్యక్షులు శెట్టిపల్లి రెడ్డయ్య, నాగార్జున, న్యాయవాది నాగార్జున, బండల శీను, రమేష్, చిన్నప్ప, జగన్నాథం, తదితరులు రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ క్రైమ్స్ అవగాహన పెంపొందించుకోవాలి

**మైదుకూరు, జనవరి 28, ప్రభాతవార్త:**
సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు అవగాహన పెంపొందించుకొని అనునిత్యం అప్రమత్తంగా ఉండాలని ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ సీనియర్ బ్రాంచ్ మేనేజర్ కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. వనిపెంట మహాత్మ జ్యోతిబాపూలే బి.సి వెల్పేర్ రెసిడెన్షియల్ పాఠశాల నందు మంగళవారం ఆర్థిక నేరాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. భారతీయ రిజర్వ్ బ్యాంక్ వారి సహకారంతో హెల్త్ ఎడ్యుకేషన్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ వారి ఆధ్వర్యం లో ఈ అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. సాంకేతిక పరిజ్ఞానం పెరిగిన నేపథ్యంలో ఆర్థిక నేరాలు ఎక్కువ అవుతున్నాయి ఆయన ఆందోళన వ్యక్తపరిచారు. సైబర్ నేరాలు జరిగిన తక్షణమే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు తక్షణ ఫిర్యాదు చేయాలని, అలాగే స్థానిక సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాల్సి ఉంటుందని తెలియజేశారు. తమ కుటుంబ సభ్యులను కూడా ఈ విషయంపై అవగాహన కల్పించాలని విద్యార్థులకు ఆయన సూచించారు. పాఠశాల ప్రిన్సిపల్ వి.నిర్మల మాట్లాడుతూ అపరిచిత ఫోన్ కాల్స్ పట్ల ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలని, ఇటువంటి అవేర్నెస్ కార్యక్రమం తమ పాఠశాల లోఏర్పాటు చేసినందుకు హర్షం వ్యక్తం చేశారు. హెడ్స్ సంస్థ అధ్యక్షుడు కృష్ణయ్య యాదవ్ మాట్లాడుతూ సైబర్ క్రైమ్స్ నివారణపై తమ సంస్థ ద్వారా అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా ఏర్పాటు చేస్తున్నామని, ప్రతి ఒక్కరు వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు ఈ సందర్భంగా కళాజాత బృందం కె.ఎస్ చక్కగా కళాజాత ద్వారా విద్యార్థులకు అధ్యాపకులకు సైబర్ క్రైమ్స్ పైన అవగాహన కల్పిం చడమైనది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థినిలు పాల్గొన్నారు.



## పెంచిన రిజిస్ట్రేషన్ చార్జీల భారంపై ప్రభుత్వం పునరాలోచన చేయాలి



**రాయచోటి జనవరి 28 ప్రభాతవార్త**
పెంచిన భూముల రిజిస్ట్రేషన్ చార్జీల భారంపై పునరాలోచన చేయాలని ప్రభుత్వాన్ని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి కోరారు. మూలిగేనక్కపై తాటికాయ పడ్డట్టు అన్న చందంగా మళ్లీ రిజిస్ట్రేషన్ చార్జీలు పెంచడం వల్ల రియల్ ఎస్టేట్ వ్యాపారం కుప్పకూలి, నిర్మాణ రంగంపై ప్రభావం పడుతుందన్నారు. ఎనిమిది నెలల నుంచి ప్రజలకు ప్రభుత్వం ఏ మేలు చేయకకుండా వారి పార్టీ నాయకుల స్వార్థమే ఆలోచిస్తున్నారన్నారు. ఎన్నికల సమయంలో రూ 14 లక్షల కోట్లు ను గత ప్రభుత్వం అప్పులు చేసిందని దుష్ప్రచారం చేశారన్నారు. ఇప్పుడు రూ 6 లక్షల కోట్లు అప్పులు మాత్రమే తేలాయన్నారు. ఇప్పుడు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేదు, నేనేం చేయలేను ఇచ్చిన హామీలను అమలు చేయలేమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడే స్వయంగా చెప్పుచున్నారంటే వారి చిత్తశుద్ధి అర్థమవుతోందన్నారు. అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ఆటంకం కలిగిస్తోందన్నారు. అధికారంలోకి వచ్చి ఏడు నెలల్లో ప్రజలకు ఏ ఒక్క సంక్షేమ పథకం ఇవ్వకుండా, పరిశ్రమలు నెలకొల్పకుండానే అప్పులు తెచ్చిన రూ.1.50 లక్షల కోట్ల నిధులు ఎక్కడికి పోతున్నాయన్నారు. సంపద సృష్టించి తాము ప్రజలకు పంచుతామని అనేక మార్లు చంద్రబాబు చెప్పుచున్నారన్నారు. చేతగాక ప్రజలపై భారాలు మోపుతారా అని ఆయన ప్రశించారు. జగన్ అధికారం లోకి వచ్చిన మూడు నెలల్లోనే 1.40 లక్షల శాశ్విత ఉద్యోగాలను భర్తీ చేసారన్నారు. మెగా డిఎస్సీ పై చంద్రబాబు నాయుడు మొదటి సంతకం చేశారని, ఆ మొదటి సంతకానికే దిక్కులేదన్నారు. కూటమి ప్రభుత్వంలో ఏ వర్గం ప్రజలు సంతోషంగా లేరన్నారు. ముఖ్యంగా నిర్మాణ రంగాన్ని దృష్టిలో ఉంచుకుని భూముల రిజిస్ట్రేషన్ చార్జీలను పెంచకుండా యధావిధిగా కొనసాగించాలని, ఇచ్చిన జిఓను వెనక్కి తీసుకునేలా పునరాలోచించాలని ప్రభుత్వానికి శ్రీకాంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా త్యాగరాజస్వామి ఆరాధనోత్సవం





**చిట్వేలి, జనవరి 28, ప్రభాతవార్త:**
నాదోపాసన ద్వారా భగవంతుని తెలుసుకోవచ్చని తెలియపరచిన వాగ్గేయకారుడు త్యాగబ్రహ్మగా పిలువబడే త్యాగరాజ స్వామి ఆరాధనోత్సవాన్ని మంగళవారం మండల పరిధిలోని నాయి బ్రాహ్మణులు సంయుక్తంగా ఘనంగా నిర్వహించారు. నాయి బ్రాహ్మణ యువత ఆధ్వర్యంలో పాత చిట్వేలి లోని త్యాగరాజ స్వామి ఆలయం నుంచి స్వామిచిత్రపటాన్ని చాందిని బండికి అలంకరించి, ప్రధాన వీధులలో మేళ,తాళాల మధ్య ఘనంగా ఊరేగించారు. సంప్రదాయ వస్త్రాలు ధరించి తమ సంగీత వాయిద్యాలతో నాయి బ్రాహ్మణులు స్వామి వారికి నీరాజనాలు సమర్పించారు. మధ్యాహ్నం స్వామి ఆలయం వద్ద పెద్ద ఎత్తున అన్నదానం నిర్వహించారు.స్థానిక ఎమ్మెల్యే అరవ శ్రీధర్, ముక్కా వరలక్ష్మి, గ్రామ ఉపసర్పంచ్ ఉమామహేశ్వర్ రెడ్డి స్వామివారి సేవలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కర్ణాటక సంగీత త్రిమూర్తులలో ఒకరైన త్యాగరాజ స్వామి సంగీతానికి ఎనలేని కృషి చేశారని, శ్రీరాముని పై ఆయన చేసిన కీర్తనలు ఎనలేనివని, ఆయన గొప్పతనాన్ని చాటుతాయని వారు కొనియాడారు. కార్యక్రమంలో మండల నాయి బ్రాహ్మణ సేవా సంఘ సభ్యులు పాటూరు సుబ్బరాయుడు, పెద్దపల్లి సుబ్బరాయుడు, పొందలూరు సుబ్రహ్మణ్యం, కుంభగిరి మునిరావు, పొందలూరు సుబ్బరాయుడు, యువత కార్యవర్గ సభ్యులు నాగేష్, వెంకటేష్, మల్లికార్జున, రామకృష్ణ, రమణ, బాల సుబ్రమణ్యం,కూటమి నాయకులు బాలు రామాంజనేయులు,కాకర్ల నాగార్జున, మాదాసు నరసింహ, మధుసూదన్, వేణుగోపాల్, బత్తిన వేణుగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. కూటమి నాయకుడు సర్పంచ్ గుత్తి నరసింహ అన్నదాన వితరణకు 50,000 ఇచ్చినట్లు కమిటీ పెద్దలు తెలియపరిచారు.

## ప్రకృతి వ్యవసాయం ఎంతో ప్రయోజనం



**సుండుపల్లి, జనవరి28,ప్రభాతవార్త:**
మండలం లోని మడితాడు గ్రామం నందు నడిమి తురక పల్లి నివాసి ఖాదర్ బాషా వారి పొలంలో, పొలం పిలుస్తుంది కార్యక్రమం జరిగింది. ఇందులో మండల వ్యవసాయఅధికారి మహబూబ్ బాషా గారు పాల్గొని, రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపలని, తక్కువ పెట్టుబడి తో కాషాయాలు, ద్రావనాలు చేసుకొని వ్యవసాయానికి ఉపయోగించడం ద్వారా పంటలు పండించ వచ్చునని, అందుకు ప్రతి గ్రామ పరిధిలో ప్రకృతి వ్యవసాయసిబ్బంది ఉన్నారని, వారు మనకు చేయిస్తా రని వివరించారు, అనంతరం ఏ గ్రేడ్ మోడల్ ను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఇందులో వి హెచ్ ఏ, రామకృష్ణ, యూనిట్ ఇంచార్జి ఎస్. వెంకటయ్య, ఐ సి ఆర్ పి లు నాగలక్ష్మి, వీర నాగయ్య, రామచంద్ర, లక్ష్మి దేవి, రైతులు పాల్గొన్నారు

## రక్తదానం పలువురికి ప్రాణదానం



**బద్వేల్ అర్బన్, జనవరి 28, ప్రభాతవార్త**
రక్తదానం మరొకరికి ప్రాణదానమని నావి లెఫ్టినెంట్ కమాండర్ గణేష్ బాలాజీ గౌతమ్ గవే పేర్కొన్నారు. మంగళవారం ఆయన ఈ కార్యక్రమాన్ని రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. పట్టణంలోని రాచపూడి నాగభూషణం కళాశాలలో మంగళవారం విద్యార్థులచే రక్తధాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ రక్తదానం వలన ఇతరుల ప్రాణాలను కాపాడవచ్చని, రక్తదానం వలన అనేక ప్రయోజనాలు ఉన్నాయని ఆయన అన్నారు. రక్తదానం చేయడం వల్ల రక్తపోటు తగ్గి శరీరంలో సమతోల్యత ఏర్పడుతుందని అందువల్ల ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలని ఆయన కోరారు. 53 మంది కళాశాల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని రక్తదానం చేశారు. బద్వేల్ మండలం కొంగలివీడు దగ్గర జరిగే బోట్ ట్రైనింగ్ క్యాంపును కమాండర్ గణేష్ బాలాజీ గౌతమ్ గవే సందర్శించి పరిశీలించారు. ఈ రక్తదాన కార్యక్రమంలో నావి స్టాఫ్ కైలాష్ కుమార్, జగదీప్ చౌహన్, లోకేష్, బద్వేల్ ప్రభుత్వ ఆసుపత్రి సూపరిడెంట్ సుబ్బారెడ్డి, కళాశాల పరిపాలన అధికారి సాయి కృష్ణ, ప్రిన్సిపల్ సత్యనారాయణ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నీతి నిజాయితీ నిర్భీతికి మారుపేరు



ప్రతిష్టాత్మక కడప జిల్లాకు ఎస్పీగా ఇటీవల పదవీ బాధ్యతలు చేపట్టిన ఈజి అశోక్‌కుమార్ నీతి నిజాయితీ నిర్భీతికి మారుపేరని, అల్ హబీబా విద్యాసంస్థల చైర్మన్ లయన్ పఠాన్ అక్బర్ ఖాన్ పేర్కొన్నారు. ఈరోజు సీనియర్ పోలీస్ ఆఫీసర్ల విశ్రాంతి గృహమునందు ఎస్పిని లయన్ పఠాన్ అక్బర్ ఖాన్ మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. కడప జిల్లాకు ఎస్పీగా రావడం కడప జిల్లా ప్రజల అదృష్టమని కొనియాడారు. ఈ సందర్భంగా అక్బర్ ఖాన్ మాట్లాడుతూ ఎస్పీ అక్బర్ ఎస్పీ అశోక్ కుమార్ 2014 నుండి 2017 వరకు కడప డీఎస్పీగా పని చేసినప్పుడు కడప జిల్లా ప్రజల కోసం ఎన్నో వినూత్న కార్యక్రమాలు చేపట్టారని, ఎర్రచందనం స్మగ్లర్ల ఆట కట్టించాలని, మాదకద్రవ్యాల సరఫరా, గంజాయి సరఫరా చేసేవారిపట్ల అత్యంత కఠినంగా వ్యవహరించారని, విధినిర్వహణలో ముక్కుసూటిగా వ్యవహరిస్తూ, తాను ఏమి చేయదలచుకున్ననో ,అది చేసి చూపించే తత్వం అశోక్ కుమార్‌దని, స్వతహాగా ఒక సామాన్య టీచరుగా తన జీవితాన్ని ప్రారంభించి గ్రూప్‌ని టాపర్‌గా ఎదిగి, డిఎస్పీ స్థాయి నుండి అనతి కాలంలోనే అడిషనల్ ఎస్పీగా పదోన్నతి పొంది, అక్కడ కూడా విధి నిర్వహణలో నిక్కచ్చిగా వివరించి ప్రభుత్వము లోని పెద్దల యొక్క ప్రశంసలను పొందిన అత్యుత్తమ పోలీస్ ఆఫీసర్ శ్రీ అశోక్ కుమార్ అని లయన్ పఠాన్ అక్బర్ కాన్ కొనియాడారు. కడప జిల్లాలో ముఖ్యంగా రవీంద్ర నగర్ ప్రాంతంలోని యువత గంజాయి బారినపడి తమ జీవితాలను సర్వనాశనం చేసుకుంటున్నారని, అట్టి యువతను, గంజాయి బారిన పడకుండా తగు చర్యలు చేపట్టాలని అక్బర్ ఖాన్ ఎస్పిని కోరారు.

## మున్సిపాలిటీలోని హోటళ్లలో ప్లాస్టిక్ నిషేధం



**బద్వేల్ అర్బన్, జనవరి 28, ప్రభాత వార్త**
పట్టణంలోని పలు హోటల్‌లను మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి సిబ్బందితో కలిసి ఆకస్మిక తనిఖీలు చేశారు. ఇందులో భాగంగా రాధాకృష్ణ హోటల్‌ను తనఖీ చేయగా సదరు హోటల్ నందు విస్తరాకులు వాడటమే గాకుండా పరిశుభ్రతలో భాగంగా సిబ్బంది అందరూ కూడా గ్లౌజులు వాడుతున్నారని సంతృప్తి వ్యక్తం చేశారు. ఇలాగే అన్నీ హోటళ్ళ వారు కూడా అనుసరించవలెనని కోరడమైనది. ప్లాస్టిక్ నిషేధంలో ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే పార్సిల్ చేయడానికి వంటి వాటికి ప్లాస్టిక్ కవర్స్ ఎట్టి పరిస్థితుల్లో వాడరాదన్నారు. కవర్స్ బదులు అందరూ తప్పకుండా విస్తరాకులు గానీ, అరటి ఆకులు గాని వాడాల నీ సూచించారు. శానిటేషన్ సెక్రెటరీ లు తమ పరిదిలోని హోటళ్ళు తరచుగా తనఖీలు చేస్తూ ఉండాలన్నారు.ప్లాస్టిక్ వాడితే చట్ట పరమైన చర్యలు తీసుకోవలయునని శానిటరీ సెక్రెటరీ లకు సూచించారు. ప్రజలు కూడా హోటళ్లలో ప్లాస్టిక్ వాడితే దగ్గర లోనీ సచివాలయం నందు ఎర్యాదు చేయవచ్చన్నారు.

## వయోజన విద్య ఉల్లాస్‌పై శిక్షణ కార్యక్రమం



**పెద్దమండెం జనవరి 28 ప్రభాతవార్త**
మండలంలో ఫిబ్రవరి 1 నుంచి వయోజన విద్య ఉల్లాస్ విద్యా కార్యక్రమం లో ప్రారంభిస్తున్నట్లు ఎంపీడీవో శ్రీధర్ అన్నారు మంగళవారం మండలంలోని సంఘమిత్ర లకు విద్యా వాలంటీర్లకు వయోజన విద్యా కార్యక్రమం పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా 15 నుండి 40 సంవత్సరాలు నిండిన వయోజనులు చదువు రాని వారికి సంఘమిత్రలు వాలంటీర్లు గ్రామంలోని వారికి రోజుకు ఒక గంట చదువును నేర్పించాల్సి ని బాధ్యత సంఘమిత్ర వాలంటీర్లు నిర్వహించాలన్నారు ఈ కార్యక్రమం మండలంలో 33 కేంద్రాల్లో నిర్వహిస్తున్నట్లు ఏపీఎం నరసింహులు అన్నారు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసి నిరక్షరాశులను అక్షరస్తులుగా తీర్చిదిద్ది తెలుగు లెక్కలను నేర్పించాలని ఎంఈఓ మనోహర్ అన్నారు ఈ కార్యక్రమంలో సంఘమిత్ర లో సీసీ లు శ్రీనివాసులు భారతి తదితరులు పాల్గొన్నారు.

## విధ్యార్థినులకు చలి కోట్లు పంపిణీ

**దువ్వూరు, జనవరి 28, ప్రభాతవార్త:**
పోరుమామిళ్లలోని చిత్తా శౌరి రెడ్డి మెమోరియల్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ ఫర్‌చిల్డ్రన్ ఇన్ నీడ్ సహకారంతో దువ్వూరు మండలంలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో చదువుతున్న 249మంది బాలికలకు సంస్థ వ్యవస్థాపకులు చిత్తా తోమస్ రెడ్డి, డాక్టర్ గీతా దంపతులు ఉచితంగా చలి కోట్లను పంపిణీ చేశారు. వీటిని సంస్థ ప్రతినిధి ప్రసాద్ రెడ్డి విద్యార్థినులకు అందజేశారు. ఈ సంధబ్బంగ వీరు మాట్లాడుతూ హాస్టల్లో ఉండి చదువుతూ చలికాలంలో ఇబ్బంది పడుతున్నారనే ఉద్దేశంతో ఈ చలి కోట్లను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మల్లేశ్వరి, ఉపాధ్యాయునిలు, విద్యార్థులు హాజరై వ్యవస్థాపకులకు కృతజ్ఞతలు తెలిపారు.




## తపాలా భీమాతో ధీమాగా ఉండండి.

**చిట్వేలి, జనవరి 28, ప్రభాతవార్త:**
గ్రామీణ తపాలా భీమా తో ప్రతి ఒక్కరు ధీమాగా ఉండవచ్చని రాజంపేట సబ్ డివిజన్ పోస్టల్ ఇన్స్పెక్టర్ జి వెంకట ప్రసాద్ అన్నారు. మంగళవారం భీమా తీసుకొని హఠాత్తుగా మరణించిన మండల పరిధిలోని రాజుకుంట పంచాయతీ అనుంపల్లి గ్రామానికి చెందిన మాదినేని చంద్రశేఖర్ భార్య రమణమ్మకు 228800 రూపాయల భీమా మొత్తాన్ని అందించారు. పి ఎల్ ఐ ఆర్ పి ఎల్ ఐ దెవలప్మెంట్ ఆఫీసర్ మునాఫ్, చిట్వేలి మండలం సబ్ పోస్ట్ మాస్టర్ ఎస్ హరి కృష్ణ,సబ్ డివిజన్ మెయిల్ ఓవర్సీర్ సుబ్రహ్మణ్యం లు మాట్లాడుతూ తక్కువ ప్రీమియంతో ఎక్కువ రక్షణను తపాల బీమా కల్పిస్తుందని, ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ బిపిఎం ఎన్ శ్రీనివాసులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## సిసి రోడ్డు నిర్మాణానికి మంత్రి భూమిపూజ



**చిన్నమండెం, జనవరి 28 ప్రభాతవార్త :**
నాగిరెడ్డిగారిపల్లెలో 32 లక్షలతో మంజూరైన సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ, నూతన బోరును మంగళవారం మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో సిమెంట్ రోడ్లు చేయడం జరుగుతుందన్నారు. నేడు నాగిరెడ్డిగారి పల్లెలో సిమెంటు రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేయడం జరిగిందన్నారు. కాంట్రాక్టర్లు సిమెంటు రోడ్ల నిర్మాణాలను నాణ్యతతో నిర్దేశించిన గడువు లోపల పూర్తి చేయాలన్నారు. అనంతరం నాగిరెడ్డిపల్లెలో నీటి సమస్య పరిష్కారానికి నూతన బోరును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాత శిశు మరణాలు తగ్గించాలి



**లకిరెడ్డిపల్లి, జనవరి 28, ప్రభాతవార్త**
మాతా శిశు మరణం తగ్గించాలని అన్నమయ్య జిల్లా శిశు సంక్షేమ శాఖ అధికారిని రమాదేవి పేర్కొన్నారు నీతి అభియోగ్ నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండల పరిధిలోని సభ భవనం నందు లక్కిరెడ్డిపల్లి ప్రాజెక్ట్ పరిధిలోని అంగన్వాడి కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా శిశు సంక్షేమ శాఖ అధికారిని రమాదేవి ఆమె మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల్లో కార్యకర్తలకు పోషణ ట్రాకర్ బాల సంజీవిని యాప్ లో నమోదు చేయవలసిన ఇండికేటర్స్ శాతం తక్కువ ఉందని దీనిని వంద శాతానికి పెంచాలని కార్యకర్తలు సూచించారు నవజాతు మాత శిశు మరణాలు తక్కువ బరువుతో పుట్టే పిల్లలు లోప పోషణ తగ్గించాలని ఆయన సూచించారు అలాగే అంగన్వాడి కేంద్రాల్లో పనితీరు మెరుగుపరచుకోవాలని ప్రభుత్వం అందిస్తున్న ప్రతిదీ యాప్‌లో పొందు పరచాలన్నారు. పిల్లల్లో నైపుణ్యత పెంచడానికి నీతి అయోగ్ వారు శరీర భాగాలు అభివృద్ధి పరిచయాల అభివృద్ధి చెందేలా అవగాహన కల్పించాలన్నారు, అంగన్వాడి కార్యకర్తలు సమయపాలన పాటించాలన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రెడ్డయ్య, సిడిపిఓ పద్మావతి నీతి అయోగ్ అధికారి వెంకటరామిరెడ్డి, అంగన్వాడీ పర్యవేక్షకులు, దాదిబి, తులసమ్మ, లతా, తదితరులు పాల్గొన్నారు.

## వాల్మీకిపురం స్కౌట్ విద్యార్థుల ప్రతిభ




**వాల్మీకిపురం జనవరి 28 ప్రభాతవార్త ః**
వాల్మీకిపురం స్థానిక పి.వి.సి. ప్రభుత్వ ఉన్నత పాఠశాల భగత్ సింగ్ స్కౌట్ ట్రూప్ తరపున ముగ్గురు స్కౌట్ విద్యార్థులు సి.ధనుష్, కె.హర్షవర్ధన్, ఎం.రితిన్ నాయక్ లు రాయచోటి పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో జరిగిన 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొని, కలెక్టర్ శ్రీధర్ చామకూరి నుండి ప్రశంసా పత్రాన్ని అందుకున్నారని పాఠశాల ఇంచార్జి హెచ్.ఎం. వెంకట రమణప్ప అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్కౌట్ వల్ల విద్యార్థులలో దేశభక్తి, సేవా దృక్పథం, జీవన నైపుణ్యాలు, జట్టుకృషి, శారీరక దారుఢ్యం అలవడుతుందని అన్నారు. స్కౌట్ మాస్టర్ రవీంద్ర రెడ్డికి ఉత్తమ సేవా పురస్కారం అందిందని అన్నారు. ఈ సందర్భంగా రవీంద్రరెడ్డి మాట్లాడుతూ ఉత్తమ సేవా పురస్కారం అందుకోవటం సంతోషంగా ఉందని, దీనితో మరింత బాధ్యత పెరిగిందని అన్నారు. స్కౌట్ విద్యార్థులను రాష్ట్ర, జాతీయ స్థాయి జంబోరీ, ఇంటిగ్రేటెడ్ క్యాంప్ లకు పంపి పాఠశాలకు మరింత పేరు తీసుకొని వస్తానని అన్నారు. రాజ్యపురస్కార్, రాష్ట్రపతి పురస్కార్ కి స్కౌట్ విద్యార్థులను సిద్ధం చేయటమే తన ముందున్న లక్ష్యం అని అన్నారు. స్కౌట్ విద్యార్థులను, స్కౌట్ మాస్టర్ రవీంద్ర రెడ్డిని ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వసుమతి, పురుషోత్తం, సి.నాగరాజ, చంగయ్య, నాగేశ్వర, చంద్రశేఖర్, ఎం.నాగరాజ, శంకర, ఖదీర్ బాషా, ఉషాకుమారి, స్కౌట్ విద్యార్థులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై విద్యార్థులు అవగాహన




**పీలేరు జనవరి 28 ప్రభాతవార్త ః**
స్థానిక సంజయ్ గాంధీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో సైబర్ క్రైమ్ మోసాల పై అవగాహన కార్యక్రమం కళాశాల ప్రిన్సిపాల్. సుధాకర్‌రెడ్డి అధ్యక్షతన సిఐ యుగంధర్, ఎస్సై బాలకృష్ణ ముఖ్య అతిథులుగా పాల్గొని సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించడం జరిగింది. సీఐ యుగంధర్ మాట్లాడుతూ సోషియల్ మీడియా ద్వారా పెట్టుబడులపై ఆకర్షితులను చేస్తూ వాట్సాప్, టెలిగ్రాం, ఇన్స్టాగ్రామ్ లింక్ ద్వారా మోసాగిస్తున్నారని అలాంటి వాటిపై అవగాహన కలిగి మోసపోకూడదని తెలిపారు ఎస్సై బాలకృష్ణ మాట్లాడుతూ ఆన్లైన్ గేమ్స్,లోన్ ఆప్‌లకు ముఖ్యంగా విద్యార్థులు ఎక్కువగా బానిసలు అవుతున్నారని వాటి వినియోగం తగ్గించి ఆర్థిక భారం పడకుండా చూసుకోవాలని తెలిపారు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ కొత్త నంబర్స్ ద్వారా వచ్చే స్పామ్ కాల్స్ మాట్లాడకూడదని, మన సమాచారాన్ని ఎవరికి తెలియ చేయకూడదు అని విద్యార్థులకి సూచించారు. అలా మోసాలు జరిగితే సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్ 1930కి ఫిర్యాదు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు వెంకటరమణయ్య, షేక్ రఫీ పాల్గొనడం జరిగింది.